విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA

EPAPER.MANAVAARTHA.NET

MANA VAARTHA

Telangana | సంపుటి: 1, సంచిక: 119 | volume: 1, Issue:119 | గురువారం 27 నవంబర్ 2025 | పేజీలు : 8 | వెల : 3.00


## ద్విభాషా రాజ్యాంగ గ్రంథం ఆవిష్కరణ



**-తెలుగు ఇంగ్లీషు రాజ్యాంగ గ్రంథాన్ని విడుదల చేసిన సీఎం రేవంత్ రెడ్డి...**
**-భాష, సంస్కృతి పరిరక్షణకు ఇది చారిత్రాత్మక అడుగు అని అభినందన...**
**-సామాన్యులకు రాజ్యాంగ అవగాహన పెంపుకు పెద్ద అవకాశమని ప్రభుత్వ విశ్వాసం...**

**హైదరాబాద్,** రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ఒక ప్రాముఖ్యమైన కార్యక్రమాన్ని చేపట్టింది. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర న్యాయశాఖ సంయుక్త ఆధ్వర్యంలో ముద్రించిన తెలుగు%-%ఇంగ్లీషు ద్విభాషా భారత రాజ్యాంగ గ్రంథాన్ని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి విడుదల చేశారు. రాజ్యాంగం తెలుగులో అందించడం రాష్ట్ర ప్రజలకు రాజ్యాంగ పట్ల అవగాహనను మరింత దగ్గర చేస్తుందని, ఇది చారిత్రాత్మక నిర్ణయమని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. రాజ్యాంగం తెలుగులో రావడం వల్ల భాషా ప్రాధాన్యం మాత్రమే కాకుండా భావి తరాలు, విద్యార్థులు, పరిశోధకులు, సాహిత్యాభిమానులకు ఎంతో ఉపయోగపడుతుందని సీఎం రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ఇప్పటి వరకు రాజ్యాంగ అధ్యయనం ఎక్కువగా ఇంగ్లీషులోనే సాగిన పరిస్థితుల్లో, ఇప్పుడు ద్విభాషా రూపంలో అందుబాటులో ఉండడంతో సామాన్యులూ సులభంగా రాజ్యాంగాన్ని చదవగలరని ఆయన అన్నారు. చట్టాలు, హక్కులు, ప్రాథమిక విధానాలపై స్పష్టమైన అవగాహన ఏర్పడటానికి ఈ గ్రంథం ఎంతో దోహదం చేస్తుందని చెప్పారు. తెలుగులోకి రాజ్యాంగ అనువాదం కఠినమైన ప్రక్రియ అని, న్యాయపదజాలం స్పష్టతను కోల్పోకుండా అనువాదం చేయడం పెద్ద సవాలు అయినప్పటికీ, న్యాయశాఖ అధికారులు అద్భుతంగా నిర్వహించారని సీఎం విశేషంగా అభినందించారు. రాష్ట్ర ప్రజలందరికీ రాజ్యాంగాన్ని అందుబాటులోకి తీసుకురావడం ప్రజాస్వామ్య బలోపేతానికి ఒక పెద్ద అడుగుగా ఆయన పేర్కొన్నారు. గ్రంథావిష్కరణ కార్యక్రమంలో న్యాయశాఖ కార్యదర్శి పాపిరెడ్డి సహా పలువురు అధికారులు పాల్గొన్నారు. ద్విభాషా రాజ్యాంగ ప్రతులు త్వరలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, గ్రంథాలయాల్లో అందుబాటులోకి రానున్నాయి.


## నల్లగొండ మహబూబ్‌నగర్ రహదారి విస్తరణకు శంకుస్థాపన



**-రూ.50 కోట్లతో నాలుగు వరుసల రహదారి...**
**-ధర్వేశిపురం నాగార్జునసాగర్ రోడ్ వరకు అభివృద్ధి...**
**-ప్రజల రాకపోకలకు భారీగా లాభం...**
**-మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి...**

**నల్లగొండ,** నల్లగొండ పట్టణంలో ధర్వేశిపురం నుండి నాగార్జునసాగర్ X రోడ్ వరకు మహబూబ్‌నగర్ నల్లగొండ ప్రధాన రహదారిని నాలుగు వరుసలుగా విస్తరించి బలోపేతం చేసే పనులకు శంకుస్థాపన చేయబడింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి రహదారి అభివృద్ధి ప్రాంత ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూర్చుతుందని పేర్కొన్నారు. రూ.50 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన ఈ రహదారి విస్తరణ ప్రాజెక్ట్ నల్లగొండ నగర పరిసరాల్లో రవాణా ఒత్తిడిని తగ్గించడాన్ని లక్ష్యంగా పెట్టుకుని రూపొందించబడింది. రోజూ భారీ వాహనాలతో నిండిపోయే ఈ మార్గం, విస్తరణ అనంతరం మరింత సురక్షితంగా మారనున్నట్లు అధికారులు తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఈ రోడ్డుపై ప్రయాణం ప్రజలకు ఇబ్బందులను కలిగిస్తున్నప్పటికీ, కొత్తగా నాలుగు వరుసల మార్గం సిద్ధమైతే రాకపోకలు వేగంగా, సజావుగా సాగనున్నాయి. ముఖ్యంగా పట్టణంలోని వ్యాపార కార్యకలాపాలు, వాహనాల తరలింపు, అత్యవసర సేవలు మరింత సులభతరంగా మారనున్నాయి. పట్టణాభివృద్ధిలో రహదారుల ప్రాధాన్యం ఎంతో కీలకమని, నల్లగొండను రవాణా హబ్‌గా తీర్చిదిద్దేందుకు ఇలాంటి ప్రాజెక్టులు మరింత వేగవంతం చేయనున్నట్లు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా భవిష్యత్తులో మరిన్ని శ్రేయోభిలాషి అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతాయని ఆయన చెప్పారు.

## పంచాయతీ రిజర్వేషన్లపై హైకోర్టును ఆశ్రయించిన గ్రామస్తులు



**హైదరాబాద్,** తెలంగాణలో పంచాయతీ ఎన్నికల ప్రకటన తర్వాత రిజర్వేషన్ల కేటాయింపుపై రాష్ట్రవ్యాప్తంగా వివాదాలు చెలరేగుతున్నాయి. ఈ నేపథ్యంలో పలు గ్రామాలకు చెందిన ప్రజలు హైకోర్టును ఆశ్రయించారు. బీసీ జనాభా అధికంగా ఉన్నా, రిజర్వేషన్ల కేటాయింపులో అన్యాయం జరిగిందని పిటిషనర్లు ఆరోపించారు. బుధవారం ఈ పిటిషన్లపై హైకోర్టు జస్టిస్ మాధవి దేవి విచారణ జరిపి, వాదనలు విన్న తరువాత కేసును రేపటికి వాయిదా వేశారు. కల్వకుర్తి నియోజకవర్గంలోని వెల్దండ తిమ్మనోనిపల్లి రిజర్వేషన్లపై దాఖలైన పిటిషన్‌లో, గ్రామంలోని వార్డులన్నీ ఎస్సీ, ఎస్టీ వర్గాలకు మాత్రమే కేటాయించడం అన్యాయమని వాదిస్తున్నారు. బీసీ జనాభా అధికంగా ఉన్నా, వారికి ఒక్క వార్డు కూడా ఇవ్వలేదని పిటిషనర్లు అభ్యంతరం తెలిపారు. ఇది రాజ్యాంగ సూచించిన సామాజిక సమతుల్యతకు విరుద్ధమని కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. సంగారెడ్డి జిల్లాలోనూ రిజర్వేషన్లపై గందరగోళం నెలకొనడంతో ఆంధోల్ మండలం రామసానిపల్లికి చెందిన మాజీ సర్పంచు ఆగమయ్య హైకోర్టును ఆశ్రయించారు. పిటిషన్లన్నింటినీ సమగ్రంగా పరిశీలించిన హైకోర్టు జస్టిస్ మాధవి దేవి, వాదనలపై మరింత స్పష్టత కోసం విచారణను గురువారానికి వాయిదా వేసింది. పంచాయతీ రిజర్వేషన్లపై తీసుకోబోయే ఈ నిర్ణయం రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల సమీకరణలను ప్రభావితం చేసే అవకాశముంది.

## గ్రామ పంచాయతీ ఎన్నికల భద్రతా ఏర్పాట్లపై రాష్ట్ర పోలీసుల సమీక్ష



**-ఎన్నికలను శాంతియుతంగా నిర్వహించేందుకు మార్గదర్శకాలు...**
**-రాష్ట్ర ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో కీలక సమీక్ష సమావేశం...**
**-పోలీసు విభాగం నుంచి ఉన్నతాధికారుల హాజరు...**

**హైదరాబాద్,** రాబోయే గ్రామ పంచాయతీ ఎన్నికలను శాంతియుతంగా, సజావుగా నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం కీలక చర్యలు చేపట్టింది. ఎన్నికల భద్రతా ఏర్పాట్లపై రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని అధ్యక్షతన వీడియో కాన్ఫరెన్స్ జరిగింది. ఈ సమావేశంలో AIG మహేష్ భగవత్, ADGP డి.ఎస్. చౌహాన్ IPSతో పాటు పోలీసు విభాగం ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఎన్నికల సమయంలో ప్రజాస్వామ్య ప్రక్రియ ఎలాంటి ఆటంకం లేకుండా సాగేందుకు ప్రత్యేక మార్గదర్శకాలు జారీ చేయాలని కమిషనర్ సూచించారు. గ్రామ స్థాయిలో భద్రతను కట్టుదిట్టం చేయడంతో పాటు, సున్నిత, అత్యంత సున్నిత ప్రాంతాలను ముందుగానే గుర్తించి అదనపు బలగాలను మోహరించాల్సిన అవసరాన్ని అధికారులు చర్చించారు. నియోజకవర్గాల వారీగా భద్రతా ప్రణాళికలు రూపొందించాలని సూచనలు జారీ చేసినట్లు సమావేశ వర్గాలు వెల్లడించాయి. పోలింగ్ కేంద్రాల వద్ద బలమైన బందోబస్తు, గలాటాలకు అవకాశం ఉన్న ప్రాంతాల్లో స్ట్రైకింగ్ ఫోర్స్‌ల సిద్ధత, సోషల్ మీడియా ద్వారా కలహాలు రెచ్చగొట్టే ప్రచారాన్ని పర్యవేక్షించడం వంటి అంశాలను సమావేశంలో పరిశీలించారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా సాగేందుకు చట్టపరమైన నిబంధనలకు ఎలాంటి ఆటంకం కలగకుండా చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు. ఈ సమావేశం ద్వారా గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో రాష్ట్ర పోలీసులు, ఎన్నికల సంఘం సమన్వయంతో ముందస్తు ఏర్పాట్లను పూర్తిచేయాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది.


## నవంబర్ 29 దీక్షా దివస్‌ను పోరాట సంకల్పంగా మార్చుకుందాం



**-బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్‌కు కేటీఆర్ విరుచుకుపాటు...**

**వరంగల్,** వరంగల్, హన్మకొండ జిల్లాల బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నవంబర్ 29న జరగనున్న 'దీక్షా దివస్' కార్యక్రమంపై సన్నాహక చర్యలను సమీక్షించి, పార్టీ శ్రేణులకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించిన కేటీఆర్, తెలంగాణ ఉద్యమంలో 29వ తేదీ చారిత్రక ప్రాధాన్యతను గుర్తు చేశారు. కేటీఆర్ మాట్లాడుతూ, "తెలంగాణ వచ్చుడో కేసీఆర్ సచ్చుడో" అన్న నినాదంతో ప్రజల మనసుల్లో నిప్పంటించిన ఉద్యమపు రోజులు ఇంతవరకు తన కళ్లముందే తిరుగుతుంటాయని చెప్పారు. ఖమ్మం తరలింపు, కేయూ వద్ద రాస్తారోకో, వరంగల్ సెంట్రల్ జైలు అనుభవాలు, శ్రీకాంతాచారి త్యాగంతో ఉద్యమం మళ్ళీ జ్వాలలు రేపిన దశలను గుర్తు చేశారు. కొత్త తరం పిల్లలకు దీక్షా దివస్ గురించి తెలియజేయడం బాధ్యతగా పేర్కొన్నారు. కేసీఆర్ ఇచ్చిన పోరాట స్ఫూర్తి, తెలంగాణ సాధనలో ఆయన చేసిన త్యాగాలను ప్రజలు మరచిపోరని అన్నారు. ఇక కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించిన కేటీఆర్, బీసీలకు ఇచ్చిన హామీలను రేవంత్ సర్కార్ అమలు చేయలేకపోతుందని ఆరోపించారు. బీసీ రిజర్వేషన్లను తగ్గించడమే కాకుండా, కుల గణన పేరిట సంఖ్యలను వక్రీకరించారని అన్నారు. "17 గ్రామాల్లో ఒక్క సీటు మాత్రమే బీసీలకు కేటాయించడం అంటే అవమానమే" అని వ్యాఖ్యానించారు. కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్‌ను కేసీఆర్ ఆలోచన మేరకు నిర్మించామని, ఈ ప్రాంతంలో ఉపాధి అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. కాంగ్రెస్ పాలన ప్రజలకు నిరాశ కలిగిస్తోందని, తిరిగి కేసీఆర్‌ను ప్రజలు కోరుకుంటున్నారని కేటీఆర్ అన్నారు. "చీకటి చూసేనేగాని వెలుగు విలువ తెలుస్తుంది భయపడేది లేదు" అంటూ కార్యకర్తలకు ధైర్యం చెప్పారు. కాకతీయ కళాతోరణాన్ని రాష్ట్ర చిహ్నం నుంచి తొలగించడానికి ప్రయత్నిస్తున్న ప్రభుత్వానికి వరంగల్ నుంచే పోరాటంతో బదులు ఇవ్వాలని పిలుపునిచ్చారు. నవంబర్ 29 దీక్షా దివస్ కార్యక్రమంలో భారీగా పాల్గొనాలని ఆయన బీఆర్ఎస్ శ్రేణులను కోరారు.

## ప్రియురాలు మోసం చేసిందన్న ఆవేదనతో ఇన్ఫోసిస్ ఉద్యోగి ఆత్మహత్య



**హైదరాబాద్,** ప్రేమించిన యువతి మోసం చేసిందన్న భావోద్వేగ ఆవేదనతో హైదరాబాద్‌లో ఓ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మేడ్చల్ జిల్లా పోచారం ఐటీ కారిడార్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇన్ఫోసిస్‌లో పనిచేస్తున్న పవన్‌కల్యాణ్ రెడ్డి (26), సోమవారం తన ఇంట్లో ఫ్యాన్‌కు ఉరివేసుకుని జీవితాన్ని ముగించుకున్నాడు. గుంటూరు జిల్లాకు చెందిన పవన్, పోచారంలోని సంస్కృతి టౌన్‌షిప్‌లో స్నేహితులతో అద్దె ఇంట్లో నివసిస్తూ నలుగురేళ్లుగా ఇన్ఫోసిస్‌లో పనిచేస్తున్నాడు. కొంతకాలంగా ఒక యువతితో ప్రేమలో ఉన్న అతను, పెళ్లి ఆశతో ఆమెతో వ్యక్తిగతంగా దగ్గరైనట్లు సమాచారం. అయితే ఇటీవల ఆ యువతి మరొక వ్యక్తితో ఉన్న ఫోటోలు చూసిన పవన్‌కల్యాణ్ తీవ్ర అనుమానం వ్యక్తం చేసి మానసిక ఆందోళనకు గురయ్యాడు. స్నేహితుల సమాచారం మేరకు హైదరాబాద్‌కు చేరుకున్న పవన్ తండ్రి శ్రీనివాస్ రెడ్డి, తన కుమారుడి ఆత్మహత్యకు కారణం ప్రియురాలి మోసమే అని పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసును స్వీకరించిన పోచారం ఐటీ కారిడార్ పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. యువకుడి ఆత్మహత్య నేపథ్యం, వ్యక్తిగత సంబంధాలు, ఇటీవల జరిగిన వాదోపవాదాలపై పోలీసులు అదనపు వివరాలు సేకరిస్తున్నారు.

# రైతులకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటాము

**- పిఎసిఎస్ చైర్మన్ బాదే చంద్రం...**


**- చైర్మన్ సన్మానించిన పలువురు బిఆర్ఎస్ నాయకులు...**

**రామాయంపేట నవంబర్ 26( మన వార్త ప్రతినిధి)**ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటామని రామాయంపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) చైర్మన్ బాదే చంద్రం స్పష్టం చేశారు. పీఏసీఎస్ చైర్మన్‌గా ఆయన తిరిగి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా, పలువురు బీఆర్ఎస్ నాయకులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చైర్మన్ చంద్రం మాట్లాడుతూ, రామాయంపేట పీఏసీఎస్ పాలకవర్గం పదవీ కాలాన్ని ప్రభుత్వం పొడిగించకపోవడంతో, తాము హైకోర్టును ఆశ్రయించామని తెలిపారు. పాలకవర్గం పదవీ కాలాన్ని పొడిగించాల్సిందిగా హైకోర్టు ఆదేశాలు జారీ చేసిందని, దీంతో తనతో పాటు పాలకవర్గం సభ్యులు ఈ నెల 19న తిరిగి బాధ్యతలు స్వీకరించినట్లు వివరించారు. ఇప్పటివరకు 1,20,000 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేశామని, మరో 60,000 క్వింటాళ్లు కొనుగోలు చేయాల్సి ఉందన్నారు. రైతులకు ఏవైనా సమస్యలు ఎదురైతే, వాటిని తమ దృష్టికి తీసుకురావాలని చైర్మన్ కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు నరేందర్, నగేష్, వెంకట్ గౌడ్ తో పాటు ఇతర సభ్యులు పాల్గొన్నారు.



# మధిరలో పర్యటించిన మంత్రి పొంగలేటి, ఎంపీ రఘురాం రెడ్డి

**మధిర, నవంబర్26( మన వార్త ):**తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి మధిరలో పర్యటించారు. పర్యటనలో భాగంగా ముందుగా రెడ్డి గార్డెన్లో జరిగిన జిల్లా అధికార ప్రతినిధి వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి కుమార్తె వివాహ వేడుకకు హాజరయ్యారు. అనంతరం ఎస్సీ కాలనీ నందు పూర్ణకంటి విజయరాణి కుమారుడు మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం యన్నం కోటేశ్వరరావు తండ్రి ఇటీవలే మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. పొంగులేటి వెంట జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డా. కోట రాంబాబు,ఐలూరి వెంకటేశ్వర్ రెడ్డి,దేవిశెట్టి రంగారావు,కటికల సీతారాంరెడ్డి,వేమిరెడ్డి లక్ష్మారెడ్డి,ఎర్రగుంట రమేష్, అమరవాది సత్యనారాయణరెడ్డి, చావలి రామరాజు, శీలం వీర వెంకటరెడ్డి మొగిలి అప్పారావు, ఐలూరి జనార్దన్ రెడ్డి, బానోతు రమణ, బండి వెంకటేశ్వర్లు, సోమా రవికాంత్,తమ్మిశెట్టి బాలకృష్ణ, చిలకా సత్యం తదితరులు పాల్గొన్నారు.



# ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టిన కారు

**-వ్యక్తికి తీవ్ర గాయాలు...**

**బెజ్జంకి, నవంబర్ 26 (మన వార్త రిపోర్టర్)**సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని బెజ్జంకి క్రాసింగ్ స్టేజ్ వద్ద కరీంనగర్ నుండి హైదరాబాద్ వెళుతున్న కారు ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. ద్విచక్ర వాహనదారుడు మండలం రామచంద్రాపూర్ గ్రామానికి చెందిన మైల శంకర్ తన ద్విచక్ర వాహనంపై మంగళవారం రాత్రి సమయంలో బెజ్జంకి కి వెళ్లేందుకు రాజీవ్ రహదారిపై యూటర్న్ తీసుకుంటుండగా హైదరాబాద్ నుండి కరీంనగర్ వెళ్తున్న కారు ఢీ కొట్టింది. ద్విచక్ర వాహనదారునికి తీవ్ర గాయాలు కాగా స్థానికులు 108 సిబ్బందికి సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న 108 సిబ్బంది బాధితుడిని కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



# వల్బాపూర్ గ్రామంలో అగ్నిప్రమాదం

**-బాధితుడికి మంత్రి పొన్నం ప్రభాకర్ ఆర్థిక సహాయం...**

**-మంత్రి..బాధితుడికి తక్షణ సహాయంగా 25,000లను ఇంద్రసేనారెడ్డి, సంతాజి చేతుల మీదుగా అందజేత...**

**-"అండగా ఉంటాం" మంత్రి పొన్నం ప్రభాకర్ ఫోన్‌లో హామీ...**

**ఎల్కతుర్తి నవంబర్ 26 మనవార్త ప్రతినిధి** వల్బాపూర్ గ్రామంలో మంగళవారం జరిగిన అగ్నిప్రమాదంలో చిర్ర రాజయ్య గౌడ్ ఇల్లు మొత్తం దగ్ధమై పెద్ద నష్టం సంభవించింది. కుటుంబం తీవ్ర ఇబ్బందుల్లో పడిన నేపథ్యంలో రవాణా శాఖ,బిసి మంత్రి పొన్నం ప్రభాకర్ వెంటనే స్పందించారు. మంత్రి ఆదేశాల మేరకు ఎల్కతుర్తి మండల అధ్యక్షుడు ఇంద్రసేనారెడ్డి, పిఏసి చైర్మన్ సంతాజి బుధవారం గ్రామాన్ని సందర్శించి రాజయ్య గౌడ్ కుటుంబాన్ని పరామర్శించారు. బాధితుడికి తక్షణ సహాయంగా మంత్రి సూచనతో ఇరవైఐదు వేల రూపాయలను(25,000) అందజేశారు. తదుపరి మంత్రి పొన్నం ప్రభాకర్ స్వయంగా రాజయ్య గౌడ్‌కు ఫోన్ చేసి మాట్లాడి, "మీ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటాం, అవసరమైన సహాయం అందిస్తాం" అని హామీ ఇచ్చారు. రఘు,శేఖర్ గ్రామశాఖ అధ్యక్షులు కట్కూరి గౌతమ్, రత్నాకర్ రావు,కృష్ణారావు, ఐలయ్య, చిత్తరంజన్, బాబురాజేష్, దీప్ చంద్రరావు, పెండ్యాల యాదగిరి, పెండ్యాల మహేందర్, స్వామి రావు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



# ఇల్లంతకుంటలో చిన్నపిల్లల ఆసుపత్రి ప్రారంభం..

**-పుట్టిన పిల్లల నుంచి 18 ఏళ్ల వరకు చికిత్స...**

**ఇల్లంతకుంట,నవంబర్ 27 (మన వార్త ప్రతినిధి):**ఇల్లంతకుంట మండల కేంద్రంలో చిన్నపిల్లల వైద్య సేవల లోటుతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలకు ఇప్పుడు సౌకర్యం లభించింది. డాక్టర్ జగన్ మోహన్ రావు ఆధ్వర్యంలో చాలాకాలంగా వైద్య సేవలందిస్తున్న శ్రీరామ హాస్పిటల్‌లో బుధవారం నూతనంగా చిన్నపిల్లల ఆసుపత్రిని ప్రారంభించారు. మండలంలో ప్రత్యేక చిన్నపిల్లల వైద్యుడు లేకపోవడంతో ప్రజలు సిరిసిల్ల,కరీంనగర్ వంటి పట్టణాలకు వెళ్లి చికిత్స పొందాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ లోటును దృష్టిలో ఉంచుకున్న డాక్టర్ జగన్ మోహన్ రావు,మండల ప్రజలకు నాణ్యమైన చిన్నపిల్లల వైద్య సేవలు అందించాలనే సంకల్పంతో,చాలా అనుభవం కలిగిన సీనియర్ పిల్లల వైద్య నిపుణుడు డాక్టర్ ఎ. వీరేష్‌ను ఆసుపత్రిలో నియమించారు. అత్యాధునిక వైద్య పరికరాలతో ప్రత్యేక విభాగం ఏర్పాటు చేసి సేవలను ప్రారంభించారు. పుట్టిన పిల్లలనుండి 18 ఏళ్ల వరకు అన్ని రకాల చికిత్సలు అందించనున్నామని డాక్టర్ ఎ. వీరేష్ తెలిపారు. సమయానుకూల సేవలు,అత్యవసర చికిత్స,ఆధునిక పరికరాలు మరియు నిపుణుల వైద్య శ్రద్ధతో ఇకపై మండల ప్రజలు దూర పట్టణాలకు వెళ్లాల్సిన అవసరం ఉండదని పేర్కొన్నారు. స్థానిక మండల ప్రజలు ఇలాంటి సేవలు అందుబాటులోకి రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు,మండల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# జిలుగుల గ్రామంలో గొర్రెలపై వీధి కుక్కల దాడి గొర్రెల యజమానికి భారీ నష్టం...

**-రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఇలాకలో అధికారుల నిర్లక్ష్యం...**

**-పలుమార్లు వార్త పత్రికలో ప్రచురించిన పట్టించుకోరా...**

**ఎల్కతుర్తి నవంబర్ 26 మన వార్త ప్రతినిధి** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం జిలుగుల గ్రామానికి చెందిన ముష్కే కుమారస్వామి తండ్రి ముస్కే ఓదెలు (50) సంవత్సరాలకు చెందిన గొర్ల మందపై బుధవారం తెల్లవారుజామున వీధి కుక్కలు గుంపులుగా దాడి చేయడంతో మొత్తం 25 గొర్రెలు చనిపోయాయి. ఈ ఘటనతో బాధిత కుటుంబం తీవ్ర ఆవేదన వ్యక్తం చేసింది వీధి కుక్కలు మందలోకి చొరబడి గొర్రెల గొంతులను కొరికి వేయడంతో వాటి ప్రాణాలు కోల్పోయినట్లు ఓదెలు ఈ ఘటనతో దాదాపు రూ? 2 లక్షల 50 వేల ఆర్థిక నష్టం వాటిలిందని ఓదెలు బోరున విలపించాడు. గ్రామంలో వీధి కుక్కల సమస్యపై పలుమార్లు అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ స్థానిక ప్రజలు మీడియా పలుమార్లు ఘటనలను వెలుగులోకి తెచ్చినప్పటికీ అధికారులు కనీస స్పందన చూపలేదని గ్రామస్తులు రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నియోజకవర్గంలో అధికారుల నిర్లక్ష్యానికి అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రజా ప్రభుత్వంలో ప్రజల కష్టాలు పట్టించుకోరు మేము అనేకసార్లు చెప్పినా చర్యలు తీసుకోకపోవడం వలన మా జీవనాధారం నాశమైంది అని బాధితుడు ఆవేదనతో పేర్కొన్నాడు. గ్రామంలో వీధి కుక్కలు పలువురిని కరచి ఆసుపత్రి పాలయ్యే సంఘటనలు కూడా తరచూ జరుగుతున్నాయని అందువల్ల వీధి కుక్కలను నియంత్రించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. మా జీవనోపాధి పూర్తిగా దెబ్బతింది ప్రభుత్వం తగిన నష్టపరిహారం అందించి మా కుటుంబానికి అండగా నిలవాలని ముష్కే ఓదెలు కుటుంబం వేడుకుంది. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# గాలిపల్లి బాలికల జట్టు ఘన విజయం...


**-సీనియర్ జిల్లా స్థాయి కబడ్డీ పోటీల్లో ప్రథమ స్థానం...**

**ఇల్లంతకుంట,నవంబర్ 26 ( మన వార్తా ప్రతినిధి )** రాజన్న సిరిసిల్ల జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం చెక్కపల్లి గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సీనియర్ జిల్లా స్థాయి కబడ్డీ టోర్నమెంట్ కం సెలెక్షన్స్ లో ఉమెన్స్ విభాగంలో ఇల్లంతకుంట మండలంలోని గాలిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికల జట్టు ప్రథమ స్థానం సాధించింది. విజయం సాధించిన బాలికలను పాఠశాల ప్రధానోపాధ్యురాలు మేకల పావని,అమ్మ ఆదర్శ కమిటి చైర్మన్ బట్టు పద్మ శ్రీనివాస్,వ్యాయామ విద్య ఉపాధ్యాయుడు సాన బాబు,ఈ తరం యువజన సంఘం అధ్యక్ష కార్యదర్శులు గోవికారి నరేష్,సాయి గణేష్,సీనియర్ క్రీడాకారుడు కేశవేని శ్రీనివాస్,ఉపాధ్యాయ బృందం మరియు గ్రామస్తులు అభినందించారు.



# వీరేశ్వరునికి విశేష రుద్రాభిషేకం

**చర్ల, నవంబర్ 26, (మన వార్త ప్రతినిధి)** చర్ల మండలం తేగడ గ్రామంలోని శివాలయం నందు బుధవారం నాడు ఉదయం ఐదు గంటల నుండి మహా గణపతి పూజ తదుపరి వీరేశ్వర స్వామికి విశేష రుద్రాభిషేకం,భద్రకాళీ సమేత వీరభద్ర స్వామికి జమ్మి పూజ జరిగింది. తదుపరి సుబ్రహ్మణ్య స్వామికి పక్కగా ఉన్న నాగ బంధమునకు విశేష రుద్రాభిషేకాలు ఉదయం నుండి అనేక మంది భక్తులచే జరిగాయి. ఉదయం పదకొండు గంటల నుండి అంతర మండపంలో వున్న మూల మూర్తిగా వున్న సుబ్రహ్మణ్య స్వామికి వల్లీ అమ్మ వారిని దేవ సేన అమ్మ వారిని కలిశాల్లోకి ఆవాహన చేసుకుని విశేష కళ్యాణం ఆ శరవణ భవునికి జరిగింది. భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి తరించారు. ప్రతీ శుక్ల పక్ష షష్టి నాడు మురుగన్ కి కళ్యాణం వుంటుంది. అలాగే కృష్ణ పక్ష చవితి నాడు గణపతి నాలుగు సోమ వారాలు ఒక మాస శివరాత్రికి రాత్రి సమయంలో శివ కళ్యాణములు తేగడ భద్రకాళీ సమేత వీరభద్ర స్వామి దేవస్థానములో జరుగునని ఆలయ నిర్వాహకులు యల్లమందల శ్రావణ్ కుమార్,ఆలయ అర్చకులు భాను ప్రకాష్ తెలియజేశారు.




# ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

**భద్రాద్రి చర్ల, నవంబర్ 26. (మన వార్త ప్రతినిధి):**ప్రభుత్వ జూనియర్ కళాశాల చర్లలో ప్రిన్సిపల్ నరేందర్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ నరేంద్ర మాట్లాడుతూ 1949లో భారత రాజ్యాంగ కమిటి రాజ్యాంగ ముసాయిదాను చేపట్టిందనీ,కమిటీ సభ్యులు 1949 నవంబరు 26వ తేదీన తొలి ముసాయిదా ప్రతులపై సంతకాలు చేశారని,అది 1950 జనవరి 26వ తేదీ నుంచి అమల్లోకి వచ్చిందని ,రాజ్యాంగ మౌలిక లక్ష్యం సామాజిక, ఆర్థిక,రాజకీయ న్యాయాన్ని అందరికీ అందించిందని, కాబట్టి రాజ్యాంగ ముసాయిదా ప్రతుల తొలి సంతకాల రోజైన నవంబరు 26వ తేదిని జాతీయ రాజ్యాంగ దినోత్సవం జరుపుకుంటామని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో భాగంగా పౌరునీతి శాస్త్ర అధ్యాపకులు శ్యామల వీర్రాజుని ప్రిన్సిపాల్ అధ్యాపకులు శాలువాతో ఘనంగా సన్మానించినారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు నందికొండ వెంకన్న, శెట్టి ప్రసాద్,జయ, కొండలరావు, కృష్ణమోహన్, గంగరాజు , ఎన్ఎస్ఎస్ పిఓ సుధాకర్, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




# రాజ్యాంగ అవతరణ దినోత్సవం రోజు రాజ్యాంగ నిర్మాతకే అవమానం

**భద్రాచలం, నవంబర్ 26. ( మన వార్త ప్రతినిధి ).**భద్రాచలం గ్రామపంచాయతీ అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యం. రాజకీయ నాయకులకు, రాజ్యాంగ నిర్మాతకు తేడా తెలియని భద్రాచలం గ్రామపంచాయతీ అధికారులు నిర్లక్ష్య ధోరణితో, ఎలక్షన్ కోడ్ లో భాగంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని గోనె సంచులతో మూసేసిన వైనం,కనీసం అవగాహన లేకుండా, రాజ్యాంగ దినోత్సవం రోజే రాజ్యాంగ నిర్మాతను అవమానించిన పంచాయతీ అధికారులు, సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్న అంబేద్కర్ అభిమానులు,దళిత ప్రజా సంఘ నాయకులు.



# పెసా చట్టం రూల్స్ ప్రకారంగా షెడ్యూల్ ప్రాంతం సర్పంచ్ వార్డు మెంబర్ల నోటిఫికేషన్ ప్రభుత్వం జారీ చేయాలి

**-జిఎస్పి రాష్ట్ర అధ్యక్షులు పాయం...**

**భద్రాద్రి, చర్ల, నవంబర్ 26. ( మన వార్త ప్రతినిధి ).**తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పంచాయతీ ఎన్నికలు త్వరలో జరుగుతున్న సందర్భంగా ఎన్నికల కమిషన్కు గిరిజనులు షెడ్యూలు ప్రాంత పంచాయతీరాజ్ పెసా చట్టం 1998, నియమాలు 2011 రూల్స్ గుర్తుకు రావడం లేదని గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ బుధవారం నాడు ఒక ప్రకటనలో మండి పడ్డారు. తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ లో రిజర్వేషన్లపై చేయబడిన యాభై శాతం పరిమితిని తొలగించడానికి రాజ్యాంగ 81వ సవరణ చట్టం 2000 సంవత్సరంలో చేయబడినదని తెలిపారు.



## గిరిజన యువతకు హాస్పిటల్ బిల్లింగ్‌లో ఉచిత శిక్షణ

**భద్రాచలం, నవంబర్ 26. ( మన వార్త ప్రతినిధి ).**సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ (ఐటిడిఎ), భద్రాచలం ఆధ్వర్యంలో ఖమ్మం మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు చెందిన గిరిజన నిరుద్యోగ




యువతకు కిమ్స్ ఫౌండేషన్, హైదరాబాద్ ఆధ్వర్యంలో హాస్పిటల్ బిల్లింగ్‌లో ఉచిత శిక్షణ అందించబడనున్నది. ఈ విషయాన్ని ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. శిక్షణ విజయవంతంగా పూర్తిచేసిన వారికి ప్రైవేట్ రంగంలోని ఆరోగ్య సంరక్షణ సంస్థల్లో ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు ఆయన చెప్పారు. శిక్షణ సమయంలో మహిళా అభ్యర్థులకు ఉచిత వసతి, భోజన సౌకర్యాలు అందించబడతాయని వెల్లడించారు. విద్యార్హతగా ఏదైనా డిగ్రీ కోర్సు పూర్తి చేసి ఉండాలి. వయస్సు పరిమితి 18 నుంచి 26 సంవత్సరాల మధ్యగా ఉండాలని తెలిపారు. ఆసక్తిగల గిరిజన యువత ఈనెల 29న ఉదయం 10 గంటలకు ఐటిడిఎ భద్రాచలం ప్రాంగణంలో గల యూత్ ట్రైనింగ్ సెంటర్‌లో విద్యార్హత పత్రాలు, ఆధార్ కార్డు, కుల ధృవీకరణ సర్టిఫికెట్ల జిరాక్స్ ప్రతులతో ఇంటర్వ్యూకు హాజరుకావాలని ఆయన సూచించారు. మరిన్ని వివరాల కోసం 6302608905, 8247255859 నంబర్లను సంప్రదించవచ్చని తెలిపారు.

## ఆ ఊర్లో గెలిచేది ఎర్రజెండానే

**-ఎర్రజెండాని మాత్రమే ఆదరిస్తున్న మల్లవరం గ్రామ ప్రజలు...**

**-మరోసారి పోటీకి సై అంటున్న సిపిఐ సిపిఎం...**

**మధిర, నవంబర్26( మన వార్త):**దేశంలో రోజురోజుకీ కమ్యూనిస్టులు అవసరం పెరుగుతుందని పదేపదే కమ్యూనిస్టు నేతలు చెబుతున్న మాట ఇది..ఈ గ్రామాన్ని చూస్తే ఆ మాట నిజమనే అనిపిస్తుంది.ఖమ్మం జిల్లా మధిర మండల పరిధి మల్లవరం గ్రామంలో సుమారు వెయ్యి ఓట్లు ఉన్న ఆ గ్రామంలో..సిపిఐ,సిపిఎంను మాత్రమే ఆ గ్రామ ప్రజలు ఆదరిస్తారు.మా గ్రామ సమస్యలు ఎర్రజెండాతోనే పరిష్కారం అవుతాయని



భావించిన గ్రామ ప్రజలు ఎర్రజెండా వైపే మొగ్గుచూపుతున్నారు.మిగతా పార్టీలకు అక్కడ నామ మాత్రమే ప్రాధాన్యత ఉంది.అయితే గత ఎన్నికల్లో మల్లారం పంచాయతీని సిపిఎం గెలుచుకోగా..మల్లవరం,రొంపిమల్ల జాలిముడి రామచంద్రపురం నాలుగు గ్రామాలకు కలిపి ఒక ఎంపీటీసీ ఉండగా ఆస్థానాన్ని సిపిఐ గెలుచుకుంది.మల్లవరం గ్రామంలో ప్రధాన పోటీ సిపిఐ సిపిఎం మధ్య ఉండగా మిగతా పార్టీలు ఆ పార్టీలతో కలిసి స్థానిక ఎన్నికలకు వెళ్లే పరిస్థితి కనిపిస్తుంది.ఈసారి మల్లవరం సర్పంచ్ స్థానాన్ని సిపిఐ కైవసం చేసుకోవాలని చూస్తుంది ఇదే క్రమంలో సిపిఎం కూడా మరోసారి పంచాయతీ మీద కన్నేసింది.సిపిఐ నుంచి మాజీ ఎంపీటీసీ సిపిఐ రాష్ట్ర నాయకులు అమరజీవి మందడపు నాగేశ్వరరావు సతీమణి రైతు సంఘం జాతీయ కౌన్సిల్స్ సభ్యులు,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు మందడపు రాణి ఈసారి బరిలోకి దిగనున్నారు.మరోవైపు సిపిఎం సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ మందడపు ఉపేందర్ సతీమణి మందడపు లక్ష్మి బరిలో ఉండనున్నారు.ఇక ఇరు పార్టీలు క్యాడర్ ఎవరికి వారు గెలుపుపై ధీమాగా ఉన్నారు.ఏది ఏమైనా అక్కడ గెలిచేది మాత్రం ఎర్ర జెండానే అనేది అర్థం అవుతుంది.

## మన రాజ్యాంగం ప్రపంచానికె ఆదర్శం...

**-మెదక్ జిల్లా విద్యాధికారి విజయ...**

**చేగుంట నవంబర్ 26( మన వార్త ప్రతినిధి)** చేగుంట మండల కేంద్రంలోని పిఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చేగుంటలో రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాజ్యాంగ పరిషత్ లోని సభ్యులందరి



ఫోటోలను సేకరించి ఫోటో గ్యాలరీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మెదక్ జిల్లా విద్యాధికారి కె.విజయ హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన రాజ్యాంగం రచించినటువంటి సభ్యులందరి ఫోటోలు సేకరించి, ఫోటో గ్యాలరీ ఏర్పాటు చేయడం అభినందనీయమని, ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా విద్యార్థులలో రాజ్యాంగం పట్ల అవగాహన కలుగుతుందని, రాజ్యాంగం ఆదర్శాలను పాటించాలని హక్కులతో పాటు, విధులను కూడ నిర్వహించాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ ఏఎంఓ సుదర్శనమూర్తి, మండల విద్యాధికారి నీరజ, ఇన్చార్జ్ ప్రధాన ఉపాధ్యాయులు రాజేశ్వర్, రఘుపతి, సుధాకర్ రెడ్డి, రాధ, సరస్వతి, రమాదేవి, శారద, రేఖ, రావుల వెంకటేష్, మనోహర్ రావు, సురేందర్, శ్రీ వాణి , ఉమా, ఉమామహేశ్వరి, హిమవర్ష, సిఆర్పి రమేష్, సత్యనారాయణ ఇతర పాఠశాలలో ఉపాధ్యాయులు ఇతర పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా నోడల్ అధికారులు విధులు నిర్వహించాలి

**-ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్...**

**రాజన్న సిరిసిల్ల, మన వార్త నవంబర్ – 26** గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల నోడల్ అధికారులు తమ విధుల పట్ల పూర్తి అవగాహన కలిగి, ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా విధులు నిర్వర్తించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. నోడల్ అధికారులతో



జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో బుధవారం ఎస్పీ మహేష్ బి గీతే, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి సమావేశమై, వారి విధుల సన్నద్ధతపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ, నోడల్ అధికారుల విధులు, బాధ్యతలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు.రాబోయే ఎన్నికలకు నోడల్ అధికారుల నియామకం చేపట్టినట్లు తెలిపారు. మానవ వనరుల నిర్వహణ, శిక్షణ, రవాణా, మోడల్ కోడ్ కండక్ట్, ఖర్చు పర్యవేక్షణ, పోస్టల్ బ్యాలెట్, ఎలక్టోరల్ రోల్స్, ఎన్నికల పరిశీలకులు విషయమై నోడల్ అధికారుల నియామకం చేసినట్లు తెలిపారు.వివిధ అంశాలకు సంబంధించి నియామకం చేసిన నోడల్ అధికారులు తమకు అప్పగించిన బాధ్యతలకు సంబంధించి అన్ని విధాలుగా సర్వ సన్నద్ధం కావాలన్నారు. ఎన్నికల నిబంధనలు సమగ్రంగా చదివి అర్థం చేసుకోవాలని సూచించారు. ఎన్నికల నిర్వహణకు సరిపోను సిబ్బందిని సమకూర్చుకోవాలన్నారు. పర్యవేక్షణ బృందాల రవాణాకు కావాల్సిన వాహనాలు సిద్ధపర్చుకోవాలన్నారు. వివిధ రకాలుగా జిల్లా యంత్రాంగానికి వచ్చే ఎన్నికల ఫిర్యాదులను వేగంగా, క్వాలిటీ పరిష్కారం చూపేలా సన్నద్ధం కావాలన్నారు.ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఖచ్చితంగా అమలయ్యేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో సిరిసిల్ల ఆర్డీఓ వెంకటేశ్వర్లు, డీఆర్డీఓ శేషాద్రి, జడ్పీ సీఈవో వినోద్ కుమార్, డీపీఓ శర్ఫుద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

## ములుగు నియోజకవర్గ జిల్లా నాయకులు భూక్య జంపన్న ఆధ్వర్యంలో ఉచిత కంటి శిబిరం విజయవంతం



**ములుగు జిల్లా నవంబర్26 మన వార్త ప్రతినిధి** బి ఆర్ ఎస్ ములుగు నియోజకవర్గ జిల్లా నాయకులు భూక్య జంపన్న ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరంలో భాగంగా 23వ సారి ఉచిత కంటి శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ ఉచిత వైద్య శిబిరానికి వివిధ మండలాల నుండి గ్రామాల నుండి పెద్ద ఎత్తున ప్రజలు వచ్చి కంటి పరీక్షలు చేయించుకున్నారు. వారికి డాక్టర్లు కంటి పరీక్షలు చేయగా 36 మందికి కంటి లోపాన్ని గుర్తించి ఆపరేషన్ నిమిత్తం హైదరాబాదులోని శంకర కంటి హాస్పిటల్ కు తీసుకువెళ్లడం జరిగింది. ఈ ఉచిత కంటి వైద్య శిబిరానికి వచ్చిన ప్రజలు మాట్లాడుతూ జంపన్న ని నిండు మనసుతో ఆశీర్వదించారు. అదేవిధంగా భూక్య జంపన్న మాట్లాడుతూ నేను పుట్టిన నా ములుగు గడ్డకు సేవ చేసే భాగ్యం నాకు కలిగినందుకు నేను సంతోషిస్తున్నాను అని అన్నారు. అలాగే నేను ప్రతి పేదవాడికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని అన్నారు. ఏ సమస్య వచ్చినా నా వంతు సహకారాన్ని అందిస్తానని, అలాగే మరికొన్ని ఉచిత వైద్య శిబిరాలు ప్రతి గ్రామ గ్రామాలలో నిర్వహిస్తానని అన్నారు.. అదేవిధంగా నిరుద్యోగులకు అతి త్వరలో మెగా జాబ్ మేళా నిర్వహించి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా కృషి చేస్తానని పేర్కొన్నారు..

## భారత దేశానికీ దిశ నిర్దేశం చూపింది రాజ్యాంగం మే


**గజ్వేల్ నవంబర్ 26 మన వార్త ప్రతినిధి** గజ్వేల్ లోని అంబేద్కర్ విగ్రహానికి పూవ్వుల గజ మాల వేసిన ప్రజా సంఘాల నాయకులు మాల మహానాడు జాతీయ నాయకులు తుమ్మ శ్రీనివాస్. దళిత సంఘాల ఐక్య కార్యాచరణ సమితి, రాష్ట్ర కార్యదర్శి చిప్పల యాదగిరి. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర పొలిటికల్ బ్యూరో మైస రాములు. మాల మహానాడు రాష్ట్ర యువజన కార్యదర్శి నీరుడి స్వామి. సిఐటియు జిల్లా



అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య. గార్లు మాట్లాడుతూ. 26 నవంబర్ 1949 బాబాసాహేబ్ అంబేద్కర్ గారి ద్వారా రాయబడిన రాజ్యాంగము పార్లమెంట్ లొ ప్రవేశ పెట్టి ఆమోదించిన దినము 26 జనవరి 1950 రాజ్యాంగము అమలులోకి వచ్చిన దినము 26 నవంబర్ 2008 నాడు కేంద్ర ప్రభుత్వము అధికారికంగా ప్రభుత్వ ఉత్తర్వులు ఇచ్చి మొత్తానికి 7 గురిలో 6 గురు బాబాసాహేబ్ ను ఒంటరి చేసి తన మనోబలం దెబ్బతీయాలని చూశారు. కాని ఇక్కడ వున్నది బుద్దుని వారసుడు కాబట్టి ఏమి చేయలేక పోయారు.మొత్తానికి 395 ఆర్టికల్స్, 8 షెడ్యూల్స్, 22 భాగాలతో రాజ్యాంగాన్ని స్వేఛ్చా స్వతంత్రం సమానత్వం, లౌకిక, ప్రజాస్వామ్యం పునాదుల మీద నిలిపి మానవ విలువలకు శాసనం చేశాడు రాజ్యాంగం ఆమోదించిన తర్వాత అంబేద్కర్ గారు మాట్లాడుతూ ఇపుడు మనము కాంట్రడిక్టరి సిచ్యువేషన్ లోకి వెళ్ళబోవుచున్నాము రాజనీతి పరంగా పొలిటికల్ గా మనకు ఓటు అధికారం లభించింది.ఒక మనిషి – ఒక ఓటు ఒక ఓటు – ఒక వాల్యూ అధికారంలోకి వచ్చిన వారు నిజాయితిగా రాజ్యాంగము అమలు చేసి సామాజిక బానిసత్వాన్ని, ఆర్థిక బానిసత్వాన్ని పారదోలాలి అని దిశా నిర్దేశం చేశాడు రాజ్యాంగము ఎలా రాశారు దీనిపై గల్లీ నుండి ఢిల్లీ వరకు చర్చ జరగాలి రాజ్యాంగము వున్నదున్నట్లు అమల్వతుందా రాజ్యాంగము అమలులోకి వచ్చి 67 సంలు గడిచిన సెక్యులర్ పార్టి పేర బ్రాహ్మలే పార్టి పేర బ్రాహ్మలే, కామ్రేడ్స్ పేర బ్రాహ్మలే.ఈ 67 సంల కాలంలొ రాజ్యాంగము బ్రాహ్మల చేతిలో వుంది రేసియల్ డిస్రిమినేషన్ అమలైంది వీరు రాజ్యాంగాన్ని అమలు చేయకుండా పెయిల్ చేస్తూ వస్తున్నారు ఇది ఆరోపన కాదు 26 జనవరి 2000 లో అప్పటి రాష్ట్రపతి కె.ఆర్.నారాయణ అన్న మాటలు రాజ్యాంగం మనల్ని అసఫలీకృతం చేసిందా మనము రాజ్యాంగాన్ని అసఫలీకృతం చేశామా మనము ఆత్మపరిశీలన చేసుకోవాలి భారత రాజ్యాంగం వర్ధిల్లాలి అంబేద్కర్ ఆలోచననే భారతదేశ నిజమైన జాతీయత అన్నారు ఈకార్యక్రమంలో పాల్గొన్న నాయకులు.

## లక్ష్మణ్ గౌడ్ స్వామి ఆధ్వర్యంలో ఘనంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ

**గజ్వేల్ నవంబర్ 26 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా ములుగు మండలం వంటిమామిడి గ్రామంలోని అయ్యప్ప సన్నిధానంలో బుదవారం ములుగు మండల బిజెపి అధ్యక్షులు లక్ష్మణ్ గౌడ్ గురు స్వామి ఆధ్వర్యంలో 18వ మహా పడిపూజ కార్యక్రమాన్ని కన్నుల పండుగగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల రాజకీయ నాయకులు పాల్గొని ఆ అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు



నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు ఈ సందర్భంగా ములుగు మండల బిజెపి అధ్యక్షులు లక్ష్మణ్ గౌడ్ గురు స్వామి మాట్లాడుతూ అందరికీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి కరుణాకటాక్షాలు ఉండాలని, అయ్యప్ప మాల ధారణ శ్రేష్టమని అయ్యప్ప మాలధారణ వేసిన వారికి అష్టైశ్వర్యాలు చేకూరుతాయని కోరిన కోర్కెలు నెరవేర్చే అయ్యప్ప స్వామి అనుగ్రహంతో సకాలంలో వర్షాలు కురిసి పాడిపంటలతో రైతులు ప్రజలు సుభిక్షంగా ఉండాలని మహా పడిపూజ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని గతంలో హైదరాబాదు నుండి శబరిమల వరకు మూడుసార్లు పాదయాత్ర చేయడం జరిగిందని ఆ అయ్యప్పస్వామి కరుణ తో శబరిమల లో వెలసిన అయ్యప్ప స్వామి మందిరం మాదిరిగా ఇక్కడ అద్భుతంగా కృత్రిమంగా మందిరాన్ని నిర్మించి మహా పడిపూజ నిర్వహించడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలుపుతూ ప్రతి ఒక్కరు దైవభక్తి కలిగి ఉండాలని అన్నారు

## పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

**రాజన్న సిరిసిల్ల, మన వార్త నవంబర్ 26** పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని ఆదేశించారు. పంచాయతీ ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని




అన్ని జిల్లాల కలెక్టర్లతో బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న గ్రామ పంచాయతీలకు 2వ సాధారణ ఎన్నికలను మూడు విడతల్లో నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేసిందని, డిసెంబర్ 11న మొదటి విడత, డిసెంబర్ 14న రెండవ విడత, డిసెంబర్ 17న మూడవ విడత పంచాయతీ ఎన్నికల పోలింగ్ జరగనున్నట్లు తెలిపారు. పంచాయతీ ఎన్నికల సంబంధించి గ్రామానికి అప్ డేట్ చేసిన రిజర్వేషన్లు, ఏ విడత పోలింగ్ ఉంటుంది, పోలింగ్ కేంద్రాల జియో లోకేషన్ వివరాలు వెంటనే టి-పోల్ వెబ్ సైట్, యాప్ లో నమోదు చేయాలని అన్నారు. టి-పోల్ వెబ్ సైట్ , యాప్ లో వచ్చే ఫిర్యాదుల పరిష్కారం కోసం జిల్లాలో నోడల్ అధికారిని నియమించాలని, ఎన్నికల కమిషన్ నుంచి వచ్చే ఫిర్యాదులను మూడు రోజులలో పరిష్కరించాలని సూచించారు. ఫైనల్ చేసిన ఓటర్ జాబితా, పోలింగ్ కేంద్రాల ప్రకారం పంచాయతీ ఎన్నికల నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. 2 కంటే ఎక్కువ పోలింగ్ కేంద్రాల్లో ఉన్న భవనం దగ్గర హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని, వెబ్ క్యాస్టింగ్ జరిగే పోలింగ్ కేంద్రాల వివరాలు పంపాలని , పోలింగ్ కేంద్రాలలో మంచి వెలుతురు, ఫర్నిచర్, పవర్ సరఫరా వంటి ఏర్పాట్లు చేయాలని అన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి మొదటి విడత ఎన్నికల నోటిఫికేషన్ నవంబర్ 27న ఉదయం 10.30 గంటల వరకు విడుదల చేయాలని అన్నారు. నోటిఫికేషన్ జారీ చేయడంతో పాటు పంచాయతీ పరిధిలోని ఓటరు జాబితా వివరాలను ప్రచురించాలని అన్నారు .నవంబర్ 27 నుంచి నవంబర్ 29 వరకు ప్రతిరోజు ఉదయం 10:30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లను స్వీకరించాలని ఆదేశించారు. పంచాయతీ ఎన్నికలకు సంబంధిత రిటర్నింగ్ అధికారులు వద్ద నామినేషన్ దాఖలు చేసేందుకు వీలుగా అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు. నామినేషన్ల పరిశీలన నవంబర్ 30 న సాయంత్రం 5 గంటల వరకు పూర్తి చేసి చెల్లుబాటైనా నామినేటెడ్ అభ్యర్థుల జాబితాను ప్రకటించాలని అన్నారు. జిల్లాలో ఉన్న ప్రింటర్లకు అనుమతి లేకుండా ఎన్నికల ప్రచార కరపత్రాల ముద్రణ చేయవద్దని ఆదేశాలు జారీ చేయాలని, ఎన్నికల ప్రచారం సంబంధించి అభ్యర్థుల వ్యయ వివరాలను నమోదు చేసేందుకు ధరలను ఖరారు చేయాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలుపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని కలెక్టర్ లకు ఎన్నికల కమిషనర్ సూచించారు. ప్రతి జిల్లాలో ఎం.సి.ఎం.సి కమిటి, జిల్లా మీడియా సెల్ ఏర్పాటు చేయాలని అన్నారు. ఎన్నికల ప్రచార సమయంలో వినియోగించే ఎలక్ట్రానిక్ వీడియోలకు ముందుగా ఎం.సి.ఎం.సి అనుమతి ఉండాలని అన్నారు. ఎన్నికల దృష్ట్యా తనిఖీలు నిర్వహించే నేపద్యంలో రైతులు పంట డబ్బులు తీసుకుని వెళ్లే సమయంలో తప్పనిసరిగా రశీదు పెట్టుకునేలా అవగాహన కల్పించాలని అన్నారు. ఎం.సి.సి అమలులో నిర్వహించే తనిఖీల లో నగదు, బంగారం, ఇతర పరికరాలు సీజ్ చేసే సమయంలో తప్పనిసరిగా రశీదు అందించాలని, సీజ్ చేసిన పరికరాలకు సంబంధించిన ఆధారాలు సమర్పించేందుకు ఏ అధికారి ముందు హాజరు కావాలని వివరాలు ఆ రసీదు లో ఉండాలని అన్నారు.ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు చేసేందుకు ఎఫ్.ఎస్.టి, ఎస్.ఎస్.టీ బృందాలను ఏర్పాటు చేశామని అన్నారు. ఎం.సి.ఎం.సి , మీడియా సెల్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ సమావేశంలో సిరిసిల్ల ఆర్డీఓ వెంకటేశ్వర్లు, డీఆర్డీఓ శేషాద్రి, డీపీఓ శర్ఫుద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ ఎన్నికల్లో బీసీలకు తీవ్ర అన్యాయం చేసిన కాంగ్రెస్

**–బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి మరియు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు మోడల శ్రీనివాస్ సాగర్...**




**దేవరకద్ర,నవంబర్ 26(మన వార్త ప్రతినిధి)**బిసి రిజర్వేషన్ల విషయంలో రేవంత్ సర్కార్ అన్ని తెలిసి బీసీలకు ఆశలు రేపి మాటతప్పి, తీవ్ర అన్యాయం చేసి నయవంచనకు గురి చేసిందని బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి మరియు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు మోడల శ్రీనివాస్ సాగర్ అన్నారు. బీసీ సమాజ్ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ.. కామారెడ్డి డిక్లరేషన్లో 42% బీసీలకు చట్టబద్ధంగా రిజర్వేషన్లు ఇచ్చిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్తామని ప్రకటించి బీసీలను మోసం చేసి అధికారంలోకి రావడానికి బీసీలను వాడుకొని నేడు 46 జీవోను తీసుకొచ్చి 17.08 శాతానికి పరిమితం చేసిన కాంగ్రెస్ పార్టీకి బీసీ సమాజం తగిన బుద్ధి చెప్తుంది అన్నారు.ఎన్నికల షెడ్యూల్ వచ్చిన బీసీ ఉద్యమాన్ని ఆపేది లేదని, మరింత ఉధృతంగా గ్రామీణ స్థాయిలో బీసీలకు జరిగిన అన్యాయాన్ని,అవమానాన్ని వివరిస్తూ,జనరల్ స్థానాల్లో కూడా బీసీలను నిలబెట్టి కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెబుతామన్నారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ పేరిట తర్వాత కుల సర్వే అని,బిల్లులు అని,తర్వాత ఢిల్లీలో ధర్నా, ఆర్డినెన్సు ,జీవోల పేరిట అడుగడుగునా ఇష్ట రాజ్యాంగ ముందుకు పోయి చట్టాలను,కోర్టు తీర్పుల నిబంధనలకు విరుద్ధంగా ముందుకెళ్లి నేడు బీసీలను నయవంచనకు గురి చేసిందన్నారు.రేవంత్ మంత్రిమండలి లోని బీసీ మంత్రులందరూ 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని,చెప్పి ఈరోజు 17.08 శాతానికి పరిమితి చేసిన మీరు బీసీ సమాజానికి ఏమి సమాధానం చెప్తారని ఆయన ప్రశ్నించారు.వెలుమల ప్రభుత్వాన్ని గద్దె దించి రెడ్డి రాజ్యం తెచ్చుకున్నందుకు బీసీలను ఒక పావుగా వాడుకొని, గద్దెనెక్కి నేడు రిజర్వేషన్ల హామీని విస్మరించి బీసీ రిజర్వేషన్లు తగ్గించి తీవ్ర అన్యానికి గురి చేయడం జరిగిందని శ్రీనివాస్ సాగర్ అన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా యూత్ అధ్యక్షుడు పాలమూర్ వెంకటేష్ గౌడ్,బీసీ సమాజ్ మహబూబ్ నగర్ నియోజకవర్గ కన్వీనర్ చిట్లపల్లి దుర్గేష్,బీసీ సమాజ్ దేవరకద్ర నియోజకవర్గ కన్వీనర్ బుదిరి శేఖర్ పాల్గొన్నారు.

## బూజునూరులో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు...

**జమ్మికుంట, నవంబర్ 27( మన వార్త ప్రతినిధి):**బూజునూరు గ్రామంలో రూపుదిద్దుకుంటున్న 'రాజగృహం'లో ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.సంఘమిత్ర సొసైటీ వ్యవస్థాపకులు సరిగొమ్ముల హరిప్రసాద్ అధ్వర్యంలో బూజునూరు గ్రామంలో మొదటిసారిగా భారత రాజ్యాంగ దినోత్సవం ఘనంగా



జరుపుకున్నారు. గ్రామస్తులను కలిపి సామాజిక మార్పును తీసుకురావడానికి ఒక వనరు కేంద్రంగా గ్రంథాలయంగా రూపుదిద్దుకుంటున్న తన కొత్త ఇల్లు రాజగృహం లో నరిగొమ్ముల హరిప్రసాద్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న నిరుపేద పిల్లలకు సైకిళ్లు, నీటి బాటిళ్లు పంపిణీ చేశారు. నిత్యం అన్యాయాలు, అత్యాచారాలు భరిస్తున్న వెనుకబడిన వర్గాల వారికి రాజ్యాంగం ఎంతో ముఖ్యమని, అది వారిని ఎలా విముక్తి చేసిందీ తెలిపిన హరిప్రసాద్, "మన సమాజంలోని వ్యక్తినే మన నాయకుడిగా ఎన్నుకోవడానికి ఓటు ఎలా సాధనమవుతుంది, అది సాధ్యం కావడానికి మొత్తం సమాజం ఏకమై చేతులు కలపాలని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రిటైర్డ్ టీచర్ గరిగ చంద్రయ్య, రాజ్యాంగ దినోత్సవం యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ, గ్రామ చరిత్రలో ఇలాంటి కార్యక్రమం ఇదే మొదటిసారి. ఇది నిర్వహించిన హరిప్రసాద్ కి మెచ్చుకోవాలని, సమాజ శ్రేయస్సు కోసం అతను చేపట్టే ప్రతి కార్యక్రమానికి మనమందరం తోడ్పడాలని, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 'సమాజానికి తిరిగి చెల్లించండి' (Pay Back to Society) సూత్రాన్ని అతను నిజంగా అనుసరిస్తున్నారని ప్రశంసించారు. దళితరత్న సరిగొమ్ముల మనోహర్ ఈ కార్యక్రమానికి హాజరై గ్రామస్తులను ఉద్దేశించి సంబోధించారు. హరిప్రసాద్ చేస్తున్న కార్యక్రమాలను అభినందిస్తూ, "అమెరికాలో సుఖంగా జీవితాన్ని గడపగలిగినా, ఆ జీవితాన్ని వదిలి గ్రామం గ్రామస్తుల అభివృద్ధి కోసం సామాజిక, ఆర్థిక రూపాంతరం కోసం తిరిగి వచ్చారని అభినందించారు. గ్రామంలో సామూహిక చైతన్యం, సామాజిక బాధ్యతలపై దృష్టి సారించిన ఈ కార్యక్రమం గ్రామానికి ఒక కొత్త దిశ నిర్దేశనిస్తుందని గ్రామస్తులు భావిస్తున్నారు. ఈ కార్యక్రమంలో సరిగొమ్ముల శ్రీనివాస్, మాజీ ఉప సర్పంచ్ సరిగొమ్ముల నాగరాజు, మురళి, లక్ష్మణ్, ఇల్లందులో సదానందం, సోమిడి చేరాలు, పాస్టర్ బాలరాజు, గ్రామ హమాలీ కార్మికులు, గ్రామస్తులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## శ్రీ ఆర్ ఆర్ హొటల్ ప్రారంభోత్సవం...



**–హాజరైన భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి...**

**యాదాద్రి భువనగిరి జిల్లా నవంబర్ / 26 / మన వార్త జిల్లా ప్రతినిధి** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రం హైదరాబాద్ వరంగల్ జాతీయ రహదారి ప్రక్కన బాల్ బిల్డింగ్ లో నూతన అంగులతో శ్రీ ఆర్ ఆర్ హొటల్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి బుధవారం రోజు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా హొటల్ యజమాన్యం సోలిపురం నాగార్జున రెడ్డి , సుబ్బురి శ్రీశైలం , నీలా దుర్గ ప్రసాద్ గౌడ్ , చిన్నం బాలరాజులు ముఖ్య అతిథి కుంభం అనిల్ కుమార్ రెడ్డిని శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ హొటల్కు విచ్చేసే వారికి రుచి శుచికరమైన టిఫిన్స్ భోజనాలు అందించాలని హొటల్ యజమానులను ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు , మార్కెట్ కమిటీ చైర్మన్ కనుకుంట్ల రేఖా బాబు రావు , ఫక్కీర్ కొండల్ రెడ్డి , మంగ ప్రవీణ్ హొటల్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ్య పడొద్దు అండగా ఉంటాము

**వెంకటాపురం నవంబర్ 26 మనవార్త** వీరభద్రవరం గ్రామం వెంకటాపురం మండలం ములుగు జిల్లా



వెంకటాపురం మండలం విరభద్రవరం గ్రామంలో గత కొన్ని సంవత్సరముల కాలము నుండి మునిగేల శ్రీరామచంద్ర మూర్తి అనారోగ్య సమస్యతో బాధపడుతున్న నిరుపేద కుటుంబనికి హాస్పిటల్ ఖర్చుల నమిత్తం గ్రామంలోనీ జాతీయ బిసి సంక్షేమ సంఘం ములుగు జిల్లా ఉపాధ్యక్షులు మంచర్ల నాగేశ్వరరావు,బట్ట నాగేందర్ తమ వంతు సాయంగా 3000 రూపాయలు,25 కేజీల రైస్ బ్యాగ్ అందజేసి,నీరుపేద కుటుంబాలకు గ్రామస్తులందరు ఆర్థికపరంగా అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు యూత్ సభ్యులు,సోలం సుధాకర్,సొలం ఓంపతి,పోడెం సురేష్, మాటూరి వెంకటేష్, సొలం సతీష్,మాటూరి వెంకటేష్, బంద రాము,గగ్గురి రమేష్, బట్ట నారాయణ,దర్రాజు దామోదర్,బట్ట శేఖర్,సొలం చంటి,పూణెం రాజేష్,బట్ట నాగేస్,బట్ట శ్రీనివాసరావు, కొక్కురి రాజు,మంచర్ల నాగరాజు,బట్ట వెంకటేశ్వర్లు, సొలం సతీష్,పుణ్యం లక్ష్మణరావు,బంద రాములు, పొనగంటి కృష్ణారావు, పొనగంటి ప్రసాద్,బట్ట మోహన్ రావు,దర్రాజు గురుమూర్తి,మంచెర్ల నరేష,బట్ట పురుషోత్తం,బంద శ్రీకాంత్,చారి, కొప్పుల ప్రసాద్,మంచర్ల అబ్బరాజు, కుంట సందీప్, బంధ సాంబం, కుంట సంపత్,కొంగురి శాసంత్,కంటం ప్రణయ్, లంజపల్లి చంటిబాబు,గుద్దేటి చరణ్,ఇండ్ల శివకుమార్, గద్దల ధనుంజయ్,కట్టం అభిషేక్,గుద్దేటి అరుణ్, మంచర్ల పురుషోత్తం,మాంచెర్ల కృష్ణ,మునిగేల హరి గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని అభినందించారు.

## పలు బాధిత కుటుంబాలను పరామర్శించినరాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కుంజా.సూర్య

**–మృతుల కుటుంబాలను పరామర్శించారు...**

**–విద్యుత్ షాట్ సర్క్యూట్ తో ఇల్లు ధగ్నం అయిన కుటుంబానికి ఆర్థికసాయం అందజేత...**

**–బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు...**

**వెంకటాపూర్( రామప్ప) నవంబర్26 మన వార్త ప్రతినిధి** వెంకటాపూర్(రామప్ప)మండలంలోని నల్లగుంట గ్రామంలో విద్యుత్ షాట్ సర్క్యూట్ తో ఇల్లు ధగ్నం అయిన బల్ల.సమ్మయ్య కుటుంబాన్ని పరామర్శించి,వారికి ఆర్థికసాయం అందించారు.అదే



గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు మందల.మధూకర్ రెడ్డి దశదినకర్మ కార్యక్రమానికి హాజరై వారి చిత్రపటానికి పూలమాలవేసి,నివాళులు అర్పించి,వారి కుటుంబాన్ని పరామర్శించారు.వెంకటాపూర్ మండల కేంద్రంలో ఈనాడు మాజీ రిపోర్టర్–మోడెం.వెంకటేశ్వర్లు గౌడ్ ఇటీవలకాలంలో మరణించగా,వారి కుటుంబాన్ని కలిసి,పరామర్శించి,ఆర్థిక సాయం అందచేసి,ప్రగాఢ సానుభూతి తెలిపిన రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి–కుంజా.సూర్య ఈ కార్యక్రమంలో భాగంగా మండలంలోని ముఖ్య నాయకులు,రాష్ట్ర నాయకులు,జిల్లా–మండల నాయకులు,యువజన కాంగ్రెస్ నాయకులు,అనుబంధసంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో–ఆర్డినేటర్–కర్రి.నాగేంద్రబాబు జన్మదిన వేడుకలు

**–కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన యువనేత కుంజా సూర్య...**

**ములుగు జిల్లా నవంబర్ 26 మన వార్త ప్రతినిధి** మంగపేట మండలం లోని రాజుపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ



నాయకులు ములుగు జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్రీ నాగేంద్ర బాబు జన్మదిన వేడుకలు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించగా ముఖ్య అతిధిగా తెలంగాణా రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి & స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు శ్రీమతి ధనసరి అనసూయ సీతక్క కుమారుడు యువనాయకుడు & రాష్ట్ర యువజన కాంగ్రెస్ సెక్రటరీ కుంజా సూర్య హాజరై నాగేంద్రబాబు కు పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమం లో జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు గుమ్మడి సోమయ్య, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇస్సార్ ఖాన్, మరియు కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు...

## వివాహాది శుభకార్యాలకు హాజరైన నియోజకవర్గ కో ఆర్డినేటర్,కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గాల్లపల్లి రాజేందర్ గౌడ్

**నూతన వధూవరులను ఆశీర్వదించిన గొల్లపల్లి రాజేందర్**

**వెంకటాపూర్ రామప్ప నవంబర్26 మన వార్త ప్రతినిధి** తెలంగాణా రాష్ట్ర పంచాయితీరాజ్,గ్రామీణాభివృద్ధి,స్త్రీ–శిశు సంక్షేమశాఖ మంత్రి,దనసరి.అనసూయ(సీతక్క) ఆదేశాలమేరకు,జిల్లా అధ్యక్షులు–పైడాకుల.అశోక్ సూచనల మేరకు/వెంకటాపూర్



మండల కేంద్రానికి చెందిన మాజీ ఎంపీటీసీ పోశాల అనిత–వీరమల్లు (వేదవ్యాస పాఠశాల ప్రధానోపాధ్యాయులు) కూతురు పూజిత – రాజ్ కుమార్ ల వివాహం బుధవారం ఇంచర్లలోని M.R. గార్డెన్ లో జరగగా కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన రాజేందర్ గౌడ్ .ఆయన వెంట NSUI జిల్లా అధ్యక్షులు–మామిడిశెట్టి.కోటి,మాజీ ములుగు రిసిస్టర్–తస్లీమా,జిల్లా ప్రధాన కార్యదర్శి–కూనూరు.అశోక్ గౌడ్ మరియు తదితర నాయకులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర బ్రహ్మోత్సవం లో విషాదం బాలిక మృతి



**కొడిమ్యాల :నవంబర్ 26 మన వార్త ప్రతినిధి** కొడిమ్యాల గ్రామానికి చెందిన తిప్పర వేణి నాగరాజు కూతురు మధుశ్రీ గ్రామంలోని వెంకటేశ్వర స్వామి దేవాలయం నందు స్వామి వారి కళ్యాణం జరుగుచుండగా రాత్రి సమయంలో సుమారు పదిన్నరా గంటలకు, దేవాలయంలో గల మెట్ల వద్ద ఇతర చిన్నపిల్లల తో ఆడుకుంటుండగా దేవాలయంలో కళ్యాణం సందర్భంగా డెకరేషన్ కొరకు అమర్చిన లైటు కరెంటు వైర్లు మధుశ్రీ మెడకి తగిలి ఎలక్ట్రిక్ షాక్ తో మృతిచెందినదని తెలుపుతూ దేవాలయం మేనేజ్మెంట్ యొక్క పర్యవేక్షణ లోపం, భద్రత నిర్లక్ష్య మరియు లైట్లు అమర్చిన వ్యక్తి అవసరమైన భద్రతా చర్యలను పాటించకపోవడం వల్ల తన యొక్క కూతురు ఎలక్ట్రిక్ షాక్ తో మృతి చెందినదని ఫిర్యాదు చేయగా కొడిమ్యల పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సందీప్ తెలిపారు

## రాజ్యాంగం పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలి

**– పరిరక్షణ కోసం ప్రతిజ్ఞ చేపట్టిన నాయకులు...**

**– కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు వెంకట్రాములు...**

**దేవరకద్ర,నవంబర్26(మన వార్త ప్రతినిధి)**భారత రాజ్యాంగం పట్ల అందరూ అవగాహన కలిగి ఉండాలని కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మ్యాతరి వెంకట్ రాములు అన్నారు.బుధవారం నాడు వనపర్తి జిల్లా మదనాపురం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి కెవిపిఎస్ ఆధ్వర్యంలో




ఆయా పార్టీల నాయకులు రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులందరూ కలిసి రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రతిజ్ఞ చేశారు. ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత దేశ రాజ్యాంగానికి ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు.రాజ్యాంగ పరిరక్షణ దేశ అభివృద్ధికి కట్టుబడి ఉండాలని,రాజ్యాంగం కల్పించిన హక్కులను ప్రతి ఒక్కరు గౌరవించాలని అన్నారు. రాజ్యాంగాన్ని చారిత్రాత్మకంగా ఆమోదించడాన్ని గుర్తు చేసుకుంటూ దేశ పురోగతికి మార్గనిర్దేశం చేయడంలో శాశ్వత పాత్ర పై నొక్కి చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మహేష్ కుమార్,నాగన్న యాదవ్,వాసిరెడ్డి,జగదీష్,రామకృష్ణ,మండల మాజికో ఆప్షన్ సభ్యులు చాంద్ పాషా,పిఎన్ఎమ్ జిల్లా అధ్యక్షులు వెంకటేష్, చిరంజీవి, మన్యం,హమాలీ కార్మికులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ చీరలు సరే,హామీల సంగతేంటి

**-బీఆర్ఎస్ పార్టీ వాజేడు మండల అధ్యక్షులు పెనుమల్లు రామకృష్ణరెడ్డి...**

**వాజేడు నవంబర్ 26 మనవార్త** రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం గత బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో మహిళలకు ఇచ్చే అన్ని సంక్షేమ పథకాల ను రద్దుచేసి ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికలు వచ్చే సరికి మహిళల ఓట్ల కోసం



రేవంతన్న కానుక అని చెప్పి బతుకమ్మ పండుగకు ఇచ్చే చీరలను ఇప్పుడు ఇచ్చి ఓట్ల రాజకీయం చేస్తుందని బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రామకృష్ణ రెడ్డి ప్రభుత్వం పై ధ్వజమెత్తారు.బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రామకృష్ణ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలప్పుడు మహిళలకు అనేక వరాలు కురిపించి వారి ఓట్లతో గద్దెనెక్కినంక గతంలో వారికి వచ్చేటటువంటి అన్ని సంక్షేమ పథకాలను రద్దు చేసిందని అన్నారు.గత ప్రభుత్వంలో తెలంగాణాలో అతి పెద్ద సంప్రదాయబద్ధమైన బతుకమ్మ పండుగను అట్టహాసంగా ప్రజలు జరుపుకున్నారని,కానీ ఈ ప్రభుత్వం బతుకమ్మ పండుగను అవహేళన చేసిందన్నారు.సంవత్సరానికి ఒక సారి జరుపుకునే పండుగను గత ప్రభుత్వం అధికారికంగా నిధులు కేటాయించి అంగరంగ వైభవంగా ప్రజలు జరుపుకునేటట్లు ఏర్పాట్లు చేస్తే ఈ ప్రభుత్వం కనీసం పండుగ రోజు సరైన లైటింగ్ కూడా ఏర్పాటు చేయలేకపోయిందన్నారు.గత ప్రభుత్వం బతుకమ్మ పండుగకు ముందే మహిళలకు బతుకమ్మ చీరలు ఇచ్చి వారు పండుగను అత్యంత వైభవంగా జరుపుకునేందుకు అన్ని రకాల సదుపాయాలు కల్పించేదని,కానీ ఇప్పుడున్న ప్రభుత్వం అధికారంలోకి వస్తే రెండు చీరలు ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తయిపోయి రెండుసార్లు వచ్చిన బతుకమ్మ పండుగకు కనీసం ఒక్క చీర కూడా ఇవ్వకపోగా ఇప్పుడు ఓట్ల కోసం చీరలు పంచి మహిళల మెప్పు పొందాలని ప్రయత్నం చేస్తుందని,అవికూడా గత ప్రభుత్వం లో 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు కెసిఆర్ చీరలు అందచేస్తే ఈ ప్రభుత్వం స్వయం సహాయక సంఘాల లో ఉన్న వారికే ఇచ్చి చేతులు దులుపుకోవడం శోచనీయమన్నారు.ఎన్నికలప్పుడు 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళ బ్యాంకు ఖాతాల్లో నెలకు 2500 రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చి నేటి వరకు 24 నెలలు పూర్తయినా ఒక్క రూపాయి కూడా వారికి ఇవ్వలేదని 24 నెలలకు నెలకు ఇస్తామన్న 2500 ప్రకారం ప్రభుత్వం ప్రతీ మహిళకు ఇప్పటివరకు 60000 రూపాయలు బాకీ ఉన్నదని,ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఆ డబ్బులు వారి ఖాతాలో జమ చేసి ఓట్లు అడగాలన్నారు.గత ప్రభుత్వం ప్రపంచం లోనే ఎక్కడా లేనివిధంగా పేదింటి ఆడబిడ్డ పెళ్లికి కల్యాణలక్ష్మి పేరుతో లక్ష రూపాయలు వారికి ఇచ్చి వారి కుటుంబాన్ని ఆదుకుందని అధికారంలోకి వస్తె లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తామని గప్పాలు పలికిన ఈ ప్రభుత్వం ఎవరికి ఇచ్చిందో చెప్పాలన్నారు.మాతాశిశు మరణాల నివారణకై, తల్లీ బిడ్డల సంక్షేమానికై బి ఆర్ ఎస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు, న్యూట్రిషన్ కిట్, కెసిఆర్ కిట్,ప్రభుత్వ ఆసుపత్రిలో వారికి సకల సౌకర్యాలు కల్పించి,మగ పిల్లవాడు పుడితే 12 వేలు, ఆడపిల్ల పుడితే 13 వేలు ఇచ్చి వారికి ఏ లోటు లేకుండా కంటికి రెప్పలా కాపాడుకుంటే ఈప్రభుత్వం వాటన్నింటినీ రద్దు చేసిందన్నారు.వితంతు మహిళలకు 4000 రూపాయల పెన్షన్ అని ఆశచూపి ఇచ్చే 2000 రూపాయలను కూడా సమయానికి ఇవ్వటం లేదన్నారు.అంతేగాక చదువుకునే విద్యార్థినులకు స్కూటీ లు అని చెప్పి ఇంతకీ ఆ పథకం అతీగతీ లేదన్నారు.మహిళలకు వచ్చే అన్ని సంక్షేమ పథకాలను రద్దు చేసి ఈ రోజు కొత్తగా స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందటానికి కొత్తగా డ్రామాలు మొదలు పెట్టారని,ఒక్క మహిళలకే ఇన్ని రకాలుగా,వారికి వచ్చే సంక్షేమ పథకాల్లో కోత పెట్టీ, ఈ రోజు కొత్తగా మీరేదో ఎన్నికల లో లబ్ధి పొందటానికి వేసే ఎత్తులు ప్రజలందరూ గమనిస్తున్నారని రాబోయే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెపుతారన్నారు.

# రెస్టారెంట్ ప్రారంభోత్సవంలో మండలం నాయకులు

**దేవరకద్ర,నవంబర్26(మన వార్త ప్రతినిధి)**వనపర్తి జిల్లా కొత్తకోట మున్సిపల్ కేంద్రంలో మదనాపురం



మండలం అజ్జకోల్లు గ్రామానికి చెందిన కావలి అశోక్ కుమార్ చెందిన తెలంగాణ స్పైసీ కిచెన్ రెస్టారెంట్ ప్రారంభోత్సవానికి మదనాపురం మండల మాజీ జెడ్పీటిసి కృష్ణయ్య యాదవ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా రెస్టారెంట్ లో పూజలు చేపట్టి కావలి అశోక్ కు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్లు రామన్పాడు కురుమూర్తి,చుక్క శివ శంకర్,మండల నాయకులు ఆవుల బాలకృష్ణ,కొత్తపల్లి మాసన్న,రామచందర్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రావణ నక్షత్రం సందర్భంగా స్వర్ణగిరిలో గిరి ప్రదక్షణ...

**యాదాద్రి భువనగిరి జిల్లా నవంబర్ / 26 / మన వార్త జిల్లా ప్రతినిధి** తెలంగాణ ప్రముఖ వైష్ణవ దేవాలయం యాదాద్రి తిరుమల స్వర్ణగిరి దివ్య క్షేత్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి శ్రవణా నక్షత్రాన్ని



పురస్కరించుకొని బుధవారం రోజున ఉదయం ఆలయ ప్రధాన ద్వారం అనంతరం స్వామివారి పాదాల వద్ద శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి మంగళా శాసనాలతో ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి శ్రవణా నక్షత్రం సందర్భంగా సుమారు 150 మంది భక్తులు శ్రీ వెంకటేశ్వర స్వామి వారి నామాలను పటిస్తూ గిరి ప్రదక్షిణ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ప్రత్యేక క్యూ లైన్ ల ద్వారా భక్తులకు దర్శన భాగ్యాన్ని ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు , చైర్మన్లు మానేపల్లి మురలీకృష్ణ గోపికృష్ణల ఆదేశాల మేరకు ఆలయ సిబ్బంది భక్తులకు శ్రీవారి దర్శన భాగ్యాన్ని కల్పించారు. స్వర్ణగిరి దివ్య క్షేత్రానికి భక్తుల సందడి నెలకొంది. స్వామివారి ధర్మ దర్శనానికి రెండు గంటల సమయం , శీఘ్ర దర్శనానికి గంట సమయం పడుతుందని ఆలయ నిర్వాహకులు తెలిపారు. గిరి ప్రదక్షణలో పాల్గొనుచున్న భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలవకుండా మంచినీటి సదుపాయాలు ఏర్పాటు చేసినట్లు ఆలయ వ్యవస్థాపక ధర్నాకర్త మానేపల్లి రామారావు తెలిపారు. భక్తుల దర్శనం అనంతరం స్వామి వారి తీర్థ ప్రసాదాన్ని పంపిణీ చేశారు.

# ఘనంగా రాజ్యాంగ దినోత్సవం



**కొడిమ్యాల :నవంబర్ 26 మన వార్త ప్రతినిధి** కొడిమ్యాల మండల కేంద్రలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం నిర్వహించుకోవడం జరిగింది ఈ సందర్భంగా బాబాసాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా అంబేద్కర్ సంఘం రాష్ట్ర కార్యదర్శి కొత్తూరి స్వామి మాట్లాడుతూ ప్రపంచంలోనే భారత రాజ్యాంగం లిఖితః పురమైన అతి పెద్ద రాజ్యాంగం రాజ్యాంగంలో ఎస్సీ ఎస్టీలకు బీసీలకు కార్మికులకు మహిళలకు అన్ని వర్గాల ప్రజలకు ఎన్నో హక్కులు కల్పించి ప్రపంచంలోనే ఒక గొప్ప రాజ్యాంగాన్ని భారతదేశానికి అందించిన మహనీయుడు డాక్టర్ భీమ్ రావు అంబేద్కర్ అని కొనియాడారు ఇట్టి కార్యక్రమంలో పర్లపెల్లి ప్రసాద్ ఎలగుర్తి రవి,కోలాపురం రమేష్, దుబ్బాక అరుణ్,రాజయ్య,రామయ్య, శంకర్,మహేష్,రమేష్, కొండయ్య,మల్లారపు,రాజయ్య బొమ్మ సురేష్,తదితరులు పాల్గొన్నారు

# బిజెపి మద్దతుచ్చే అభ్యర్థులను సర్పంచులుగా ఏకగ్రీవం చేయండి

**-కేంద్ర ప్రభుత్వ నిధులతో గ్రామపంచాయతీల అభివృద్ధి, ఏకగ్రీవమైన గ్రామానికి 10 లక్షల నిధులు కేటాయింపు...**

**-సిద్దిపేట జిల్లా మాజీ అధ్యక్షుడు గంగాడి మోహన్ రెడ్డి...**


**ఎల్కతుర్తి నవంబర్ 26 మన వార్త ప్రతినిధి** బిజెపి మద్దతు ఉన్న అభ్యర్థులను సర్పంచులుగా ఏకగ్రీవం చేస్తే ఆ గ్రామపంచాయతీలకు కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ చొరవతో పదిలక్షల రూపాయాల నజరానా ఇస్తామని



గంగాడి మోహన్ రెడ్డి ప్ర కటించారు. హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు మన్నుర్తి శ్రీకాంత్ యాదవ్ అధ్యక్షతన నిర్వహించిన విలేకరుల సమావేశంలో ముఖ్యఅతిథిగా సిద్దిపేట జిల్లా మాజీ అధ్యక్షుడు గంగాడి మోహన్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రామ్ గోపాల్ రెడ్డి అసెంబ్లీ కన్వీనర్ గుర్రాల లక్ష్మారెడ్డి వీరమల్ల రవీందర్ రెడ్డి పాల్గొన్నారు. మోహన్ రెడ్డి మాట్లాడుతూ, గత బి ఆర్ఎస్ ప్రభుత్వం ఏకగ్రీవ గ్రామపంచాయతీలకు రూ? ఐదు లక్షలు ఇస్తామని మహామీ ఇచ్చిందని ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని ఆరోపించారు. గతంలో కాంగ్రెస్ కూడా ఇలాంటి హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిందని ఆ రెండు పార్టీల మాటలు నమ్మవద్దని ప్రజలను కోరారు. గ్రామ పంచాయతీలకు నిధులు ఇచ్చేది కేంద్ర ప్రభుత్వం అని పొరపాటున కాంగ్రెస్ లేదా బి ఆర్ఎస్ మద్దతు దారులు గెలిస్తే కొత్త నిధులు రావన్నారు. కేంద్రం నుంచి వచ్చే నిధులు పక్కదారి పట్టే ప్రమాదం ఉందని హెచ్చరించారు. కరీంనగర్ పార్లమెంటు పరిధిలో ఎంపీ బండి సంజయ్ రూ?ఐదు కోట్ల నిధులతో ఆసుపత్రుల్లో అత్యాధునిక పరికరాలు ఇచ్చారని విద్యార్థుల ఎగ్జామ్ ఫీజులు తల్లిదండ్రులకు భారం కావద్దని ఆలోచనతో ఫీజులు చెల్లించారని విద్యార్థులకు సైకిల్ పంపిణీ చేశారని గుర్తు చేశారు. సి ఎం ఎస్ ఆర్ నిధుల ద్వారా కోట్లాది రూపాయలు తీసుకొచ్చి విద్య వైద్య రంగాల్లో ఖర్చు చేశారని కేంద్ర ప్రభుత్వం ద్వారా మరిన్ని నిధులు తెచ్చి గ్రామపంచాయతీల అభివృద్ధికి కృషి చేసేందుకు బిజెపి తరపున అభ్యర్థులను ఏకగ్రీవం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు ఎర్రగొల్ల శ్రీనివాస్ యాదవ్, జిల్లా కౌన్సిల్ నెంబర్ కుడితాడి చిరంజీవి, సీనియర్ నాయకులు కంచర్ల శంకరయ్య, ముష్కే వెంకటేష్ యాదవ్, ఆడెపు శ్రీ వర్ధన్, పల్లెపాటి మధుకర్, చిదురాల వెంకటేష్, ఎర్ర గొల్ల రాజు, సుకినే సుధాకర్, హింగే దేవరావు, మాజీ సర్పంచులు బూర్గుల రామారావు, కుడితాడి రాజు, సామల సురేష్ రెడ్డి, పోలు కోటేశ్వర్, రావుల సంపత్, రంజిత్ కుమార్, శ్రీకాంత్, నాంపల్లి అశోక్, అల్లి కుమార్, పోగుల ప్రశాంత్, ముద్రబోయిన అనిల్, మద్దతు తిరుపతి, సాంబశివారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పార్టీల చూపు కలకొండ గ్రామ చింతపల్లి వెంకటయ్య గౌడ్ వైపు కలకొండ గ్రామస్తులు

**కల్వకుర్తి నవంబర్ 26 మనవార్త ప్రతినిధి** మాడుగుల మండలం కలకొండ గ్రామంలో గ్రామస్తులు మాట్లాడుతూ కలకొండ అభివృద్ధి దాత చింతపల్లి వెంకటయ్య గౌడ్. ఎన్నో అభివృద్ధి పనులు ఎన్నో సేవా కార్యక్రమాలు చేయడం జరిగిందని.సర్పంచ్ గా



అతనికి అవకాశం రాకపోవడంతో స్థానిక సర్పంచ్ ఎలక్షన్ లో ఆయన ఏ పార్టీకి సపోర్ట్ చేస్తే ఆ పార్టీ అభ్యర్థి కి కలకొండ గ్రామ ప్రజలు సపోర్టు చేసి భారీ మెజారిటీతో గెలిపిస్తామని అన్ని పార్టీల రాజకీయ నాయకులు ప్రతిరోజు అతనిని కలవడం జరుగుతుంది.కలకొండ గ్రామ ప్రజల నిర్ణయంతో చింతపల్లి వెంకటయ్య గౌడ్ సర్పంచ్ అభ్యర్థికి సపోర్ట్ చేయడం జరుగుతుందని చింతపల్లి వెంకటయ్య గౌడ్ కలకొండ గ్రామంలో సొంతంగా నాలుగు గుడి గోపురాలు కట్టించడం జరిగిందని.గ్రామం మొత్తం సీ.సీ.కెమెరాల ఏర్పాటు మండలంలోని గ్రామాలలో ఎవరు చనిపోయిన జనని ఫౌండేషన్ తరపున అట్టి కుటుంబానికి 5,000 రూపాయల ఆర్థిక సాయం చేయడం ఎవరైనావిద్యార్థులుఉన్నతచదువులుచదువుకోవాలంటే తమ వంతు 5000 నుండి 10000 వరకు సహాయం చేయడం అలాగే గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థిని విద్యార్థుల కోసం వాలీబాల్. క్రికెట్ కిడ్స్.బ్యాగ్స్.నోట్ బుక్స్ పాఠశాల కోసం 4 మరుగుదొడ్ల ఏర్పాటు అలాగే మినరల్ వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేయడం జరిగింది.కలకొండ గ్రామంలో ప్రమాదాలు జరగకుండా ప్రమాద హెచ్చరికల భారీ గేట్లు ఏర్పాటు చేయడం రోడ్డుకు అడ్డంగా కంప చెట్లు ఉంటే సొంత ఖర్చులతో రోడ్డుకు ఇరువైపులా పనికిరాని చెట్లను జెసిబి లు పెట్టి తొలగించడం జరిగిందని గ్రామంలో వీధిలైట్లు ఏర్పాటు చేయడం ఇలా చెప్పుకుంటూ పోతే ఏ పార్టీ నాయకుడు కూడా చేయలేని పనులను సుమారు కోటిన్నర సొంత డబ్బులు ఖర్చు చేసి ఎన్నో అభివృద్ధి పనులకు శ్రీకారం చేయడం జరిగింది. ఇప్పుడు జరగబోయే సర్పంచ్ ఎలక్షన్ లో ఏ పార్టీ గెలవాలన్నా చింతపల్లి వెంకటయ్య గౌడ్ సహాయ సహకారాలు ఉంటే విజయం భారీగా సాధించొచ్చని బి.ఆర్. ఎస్. కాంగ్రెస్. బిజెపి పార్టీ నుండి సర్పంచ్ గా నిలబడే అభ్యర్థులు ఇప్పటినుండే అతనిని సంప్రదించడం జరుగుతుంది. ఈ విషయంపై జనని ఫౌండేషన్ చైర్మన్ చింతపల్లి వెంకటయ్య గౌడ్ ను మీడియా ప్రతినిధులు సంప్రదించగా ఇంకా పూర్తి మద్దతు ఏ పార్టీకి చెందిన నాయకునికి ఎవరికీ ఇవ్వలేదని నీతి నిజాయితీతో ప్రజల గురించి ఆలోచించే వ్యక్తికి గ్రామ అభివృద్ధి కోసం పాటుపడే వ్యక్తి కి తన జనని ఫౌండేషన్ తరపున సపోర్ట్ ఉంటుందని కలకొండ గ్రామ అభివృద్ధి కోసం పాటుపడే వ్యక్తికి అన్ని విధాల సపోర్టుగా ఉండి తమ వంతు సహాయ సహకారాలు అందించడం కాక భారీమెజార్టీతోగెలిపించుకోవడంజరుగుతుందని జనని ఫౌండేషన్ చైర్మన్ చింతపల్లి వెంకటయ్య గౌడ్ మీడియాకు తెలియజేశారు

# పాఠశాలలో మొక్కలు నాటిన ఉపాధ్యాయుడు...

**జమ్మికుంట, నవంబర్ 27( మన వార్త ప్రతినిధి):**జమ్మికుంట మండలం కోరపల్లి ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న



సీనియర్ ఉపాధ్యాయుడు గుడిమిల్ల బలరాం ఉపాధ్యాయ వృత్తి లో చేరి 27 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పర్యావరణ పరిరక్షణ, చెట్ల యొక్క ప్రాముఖ్యత విద్యార్థులకు తెలియాలనే ఉద్దేశంతో, తాను తన ఇంటి పై పెంచుతున్న మొక్కల నుండి 63 మొక్కలను తీసుకువచ్చి పాఠశాలలో మండల విద్యాధికారిని మంతిని హేమలత, స్కూల్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు, శ్రీనివాస్ రెడ్డి హైస్కూల్, ప్రధానోపాధ్యాయులు రవీందర్, హైస్కూల్ ఉపాధ్యాయులు, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల చేత మొక్కలను నటించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారిని హేమలత మాట్లాడుతూ తన క్రియేటివిటీతో ప్లాస్టిక్ బాటల్స్ ను, వివిధ ఆకృతులలో తయారుచేసీ అందులో మొక్కలను పెంచే విధానాన్ని ప్రదర్శించినందుకు, ఇలాంటి వినూతన కార్యక్రమాలు చేస్తూ, పాఠశాల సుందరికరణ కొరకు మొక్కలను నాటుతున్నందులకు సీనియర్ ఉపాధ్యాయుడు గుడిమిల్ల బలరాం ను అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారిని మంతెన హేమలత, కాంప్లెక్స్ హెచ్ఎం శ్రీనివాసరెడ్డి, డాక్టర్ తిరుపతయ్య (మానవహక్కుల వేదిక), పాఠశాల ప్రధానోపాధ్యాయులు, రవీందర్, సీనియర్ ఉపాధ్యాయులు గుడిమిల్ల బలరాం, కుమారి, వి వి స్పందన, హైస్కూల్ ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

# పంచాయతీ సర్పంచ్ వార్డు మెంబర్లకు నామినేషన్ స్వీకరణ ప్రక్రియ ప్రారంభం

**మధిర, నవంబర్26( మన వార్త):**మధిర మండలంలో గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు మెంబర్లకు నామినేషన్ స్వీకరణ ప్రక్రియ ప్రారంభం.మండలంలో మొత్తం ఎనిమిది క్లస్టర్ల నుండి నామినేషన్లు స్వీకరించబడతాయి.. నామినేషన్ వేసే వ్యక్తులు



స్వయానా నామినేషన్ దాఖలు చేయాలి ఏ ఇతరుల నుండి నామినేషన్లు స్వీకరించబడవు. గ్రామపంచాయతీ సర్పంచ్ పోటీ చేసే వ్యక్తి నిబంధనలకు లోబడి కొత్త ఎకౌంటును ఓపెన్ చేసి ఆ అకౌంట్ డీటెయిల్స్ .. అప్పుడవిత్ నామినేషన్ అప్లికేషన్ పూర్తి చేయాలి.సర్పంచి పోటీ చేసే జనరల్ కేటగిరీకి సంబంధించి 2000, ఎస్సీ, ఎస్టి, బీసీ 1000 రూపాయలు, వార్డు మెంబర్ కు పోటీ చేసేవారు జనరల్ కేటగిరి 500 ఎస్సీ ఎస్టీ బీసీ 250 రూపాయలు నామినేషన్ రోజే చెల్లించాలి.. అని తాహాసిల్దార్ రాళ్ల బండి రాంబాబు, ఎంపీడీవో వెంకటేశ్వర్లు తెలియజేశారు

# పోస్టర్ ఆవిష్కరణ...



**జమ్మికుంట, నవంబర్ 27( మన వార్త ప్రతినిధి):** ఈనెల 28న కళాభారతి కరీంనగర్ లో తెలంగాణ జానపద సకల వృత్తి కళాకారుల సంఘం ఆవిర్భావ సదస్సు నిర్వహిస్తున్న సందర్భంగా తాళ్లపల్లి సంధ్య గౌడ్ రాష్ట్ర అధ్యక్షుల వలస సుభాష్ చంద్ర బోస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆదేశాల మేరకు బుధవారం పట్టణంలోని మోత్కులగూడెం చౌరస్తా లో పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమములో దాట్ల నిర్మల రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మండల సభ్యులు, పింగిలి రమ, ఉయ్యాల సుజాత,కోరే స్వప్న, రావుల సంతోష, మేకల సౌజన్య,ఏభూషి లత, ఉప్పు మల్లేశ్వరి, తంద్ర కోమల, స్వర్ణలత, సప్న, సభ్యులు పాల్గొన్నారు.

## 108 బంగారు పుష్పాలతో శ్రీహరికి అష్టదళ పాదపద్మార్చన...

**-ఘనంగా స్వర్ణగిరీశుడి దివ్య విమాన రథోత్సవం...**

**-శోభాయమానంగా శ్రీనివాసుడి నిత్య కళ్యాణ మహోత్సవం...**

**యాదాద్రి భువనగిరి జిల్లా నవంబర్ / 26 / మన వార్త జిల్లా ప్రతినిధి** తెలంగాణ ప్రముఖ వైష్ణవ పుణ్య క్షేత్రమైన తెలంగాణ యాదాద్రి తిరుమల స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో బుధవారం రోజు సకల పుణ్య ప్రాప్తి కొరకు సుదర్శన నరసింహ హవనంను నిర్వహించిన అనంతరం స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య పాదారవింద ములకు ఒక వంద ఎనిమిది బంగారు అష్టదళ పద్మ పుష్పాలతో శ్రీవారికి అష్టోత్తర శతనామాలతో అష్టదళ పాదపద్మార్చన సేవ చేయడం జరిగింది.



ఉదయం 10:30 లకు పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి నిత్య కళ్యాణ మహోత్సవం ఆలయ ప్రధాన అర్చకులు దిట్టకవి శ్రవణ్ స్వామి దివ్య కరములచే అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వర్ణగిరి క్షేత్రంలో స్వామివారి నిత్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా నేడు సుమారు 3000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30 లకు గోదాదేవి పద్మావతి అలివేలు మంగమ్మ శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దివ్య విమాన రథోత్సవాన్ని భక్తులు గోవింద నామాలు పటిస్తూ స్వామి వారి రథాన్ని లాగారు. అనంతరం ఆలయ అర్చక స్వాములు శ్రీవారికి కర్పూర మంగళ హారతులను సమర్పించగా భక్తులు స్వామి వారిని నయనానందకరంగా దర్శించుకున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణలు తెలిపారు.

## పేద వధువులకు బి.టి.ఆర్ ఫౌండేషన్ ఎల్లప్పుడూ తోడు...



**-వ్యవస్థాపకులు బెంద్రం తిరుపతిరెడ్డి...**

**ఇల్లంతకుంట,నవంబర్ 26 ( మన వార్త ప్రతినిధి ):** ఇల్లంతకుంట మండలంలోని కందికట్కూర్ గ్రామంలో పేద కుటుంబానికి చెందిన కొమిరే బాలయ్య గౌడ్-లక్ష్మి దంపతుల కుమార్తె స్వాతి వివాహానికి బి.టి.ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బెంద్రం తిరుపతిరెడ్డి 10,000 రూపాయల విలువగల టేకు మంచాలను బుధవారం వితరణ చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపకులు బేంద్రం తిరుపతిరెడ్డి మాట్లాడుతూ మండలంలోని ఏ గ్రామంలోనైనా పేద కుటుంబాల కుమార్తెల వివాహాలకు ఎల్లప్పుడూ బి.టి.ఆర్ ఫౌండేషన్ సహాయం అందిస్తుందని తెలియజేస్తూ ప్రతి గ్రామంలో సేవా ప్రతినిధులు సమాచారం అందిస్తే,పేద ఆడబిడ్డల వివాహాలకు కళ్యాణ్ కానుకలుగా సహాయం అందిస్తామని అన్నారు. ఈ పుణ్య శుభ సందర్భంలో ఫౌండేషన్ సేవా ప్రతినిధులు మాజీ సర్పంచ్ ముత్యము అమర్,మాజీ ఎంపీటీసీ దొమ్మటి కిషోర్,నరేంద్ర పంతులు,తూటీ పర్శారాములు,తాళ్లపెల్లి రవి,రాచకొండ రోశాలు,ముత్యము రాములు,భూమల్ల ప్రశాంత్,గుండెల్లి మల్లేష్ యాదవ్,దొమ్మటి లక్ష్మణ్,రంగు రజిని,ఎగుర్ల మల్లేశం,దొమ్మటి సురేష్,రాగర్ల అనిల్,చెక్కిళ్ళ ఏళ్ళయ్య,తల్లపెల్లి అశోక్,జంగిటి మహేశ్,గుగ్గిళ్ళ పోచయ్య,జంగిటి రాములు తదితరులు వధువును ఆశీర్వదించారు.

## ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు...

**జమ్మికుంట, నవంబర్ 27( మన వార్త ప్రతినిధి):** భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ బ్లాక్ - బీ అధ్యక్షుడు (న్యాయవాది) మొలుగూరి సదయ్య ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. తహసిల్దార్ వెంకట్ రెడ్డి,మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ నాయకులు పాల్గొని అంబేద్కర్ కూడలిలో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.




కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ వెంకట్ రెడ్డి, కమిషనర్ , నాయకులు మాట్లాడుతూ రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తి అయ్యిందని చెప్పారు. రాజ్యాంగం అందించిన హక్కులు, స్వేచ్ఛలు, ప్రజాస్వామ్య విలువలను కాపాడటం ప్రతి భారతీయుని బాధ్యత అని గుర్తు చేశారు. సమాజం ప్రగతి పథంలో సాగాలంటే అంబేద్కర్ చూపించిన మార్గాన్నే అనుసరించాలని సూచించారు. దేశంలోని ప్రతి పౌరుడు రాజ్యాంగాన్ని చదివి వాటిపై అవగాహన కలిగి ఉండాలన్నారు. స్వాతంత్రం వచ్చిన రెండు సంవత్సరాల 11 నెలలకు భారత రాజ్యాంగం ఆమోదం పొందిందని గుర్తు చేశారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 వల్లే దేశంలోని సాధారణ వ్యక్తులు ముఖ్యమంత్రి, ప్రధానమంత్రి, రాష్ట్రపతిగా నిలబెట్టిన ఖ్యాతి భారత రాజ్యాంగానిదేనని పేర్కొన్నారు. మహిళలు సైతం రాజకీయాలలో రాణిస్తున్నారు అంటే అందుకు కారణం భారత రాజ్యాంగం అని వివరించారు. ఈ కార్యక్రమములో నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# రహదారి భద్రతా చర్యలు కీలకమైనవి...

**యాదాద్రి భువనగిరి జిల్లా నవంబర్ / 26 / మన వార్త జిల్లా ప్రతినిధి** రోడ్డు ప్రమాదాలలో విలువైన ప్రాణాలను కాపాడటానికి , పకడ్బందీగా చర్యలు చేపట్టాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు. బుధవారం వి.సి సమావేశ మందిరంలో రోడ్డు భద్రత పై జిల్లా స్థాయి అధికారులతో సమన్వయ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో రహదారి భద్రతా చర్యలు కీలకమైనవని అన్నారు. ఈ చర్యలను తీసుకోవడంలో అన్ని శాఖల మధ్య సమన్వయం అవసరమని , ప్రతి శాఖ సమిష్టిగా క్షేత్రస్థాయిలో పరిశీలించాలని సూచించారు.



రోడ్డు ప్రమాదాలు జరిగేందుకు ఆస్కారం ఉన్న ప్రదేశాలను గుర్తించి ఇకపై అక్కడ ప్రమాదాలు సంభవించకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలన్నారు. ప్రత్యేకించి పోలీస్ శాఖ గుర్తించిన బ్లాక్ స్పాట్లు , సూచించిన ప్రదేశాలలో ప్రమాదాల నివారణకు ఆర్ అండ్ బి , నేషనల్ హై వే , అలాగే ఇతర శాఖలు పూర్తి సహకారం అందించి ప్రమాదాలను నివారించేందుకు సహక రించాలన్నారు. జిల్లాలో ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను (బ్లాక్ స్పాట్లు) గుర్తించి ప్రమాదాలను నివారించేందుకు సమగ్ర చర్యలు చేపట్టాలన్నారు. నేషనల్ హై వే మీద ఎక్కువగా ప్రమాదాలు జరుగు తున్నాయన్నారు. ప్రమాదాలు జరిగేందుకు అవకాశం ఉన్నచోట్ల ప్రమాద సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. రోడ్లపై రుంబుల్ స్ట్రిప్స్ , స్టడ్స్ , సూచిక బోర్డులు , బ్లింకర్స్ వంటి ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు అన్ని శాఖల మధ్య సమన్వయంతో జిల్లాల్లో రోడ్డు ప్రమాదాలు సంభవించకుండ పటిష్టంగా ఏర్పాట్లు చేయాలన్నారు. అధిక వేగం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని , వేగ పరిమితిని ఖచ్చితంగా అమలు చేయాలన్నారు. అవసరమైన చోట్ల సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. డీసీపీ ఆకాంక్ష యాదవ్ మాట్లాడుతూ ఎక్కువగా ప్రమాదాలు జరిగే స్పాట్స్ ని గుర్తించాలన్నారు. రోడ్డులు సరిగా లేని చోట్ల , వెంటనే మరమ్మతులు చేయించాలన్నారు. ఎక్కువగా ప్రమాదాలు జరిగే చోట సూచిక బోర్డులను , బ్రింకర్స్ , స్పీడ్ లిమిట్ బోర్డ్స్ లను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఏసీబీ లక్ష్మీనారాయణ , ట్రాఫిక్ ఏసిపి ప్రభాకర్ రెడ్డి , జిల్లా రోడ్లు భవనాల అధికారి సరిత , అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామరాజు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఘోర రోడ్డు ప్రమాదం ఇద్దరి మృతి





**పెబ్బేరు.నవంబర్26 (మన వార్త ప్రతినిధి)** వనపర్తి జిల్లా పెబ్బేరు మండలంలోని పెబ్బేరు పట్టణ శివారులోని ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. బైకు మీద వెళ్తూ రోడ్డు దాటుతుండగా ఓ కారు వేగంగా వచ్చి ఢీకొట్టడంతో ఇద్దరు వ్యక్తులు మృతి చెందిన ఘటన వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణ శివారులోని రంగాపూర్ బైపాస్ వద్ద జాతీయ రహదారిపై జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... పెబ్బేరు మండలం రంగాపురం గ్రామానికి చెందిన ఎద్దుల రమేష్ (50) తన కుమార్తె భర్త అయిన కొల్లాపూర్ కు చెందిన ప్రవీణ్ (32) ఇద్దరూ కలిసి రంగాపురం నుంచి పెబ్బేరుకు బైక్ పై వస్తున్నారు. ఈ క్రమంలో బైపాస్ వద్ద రోడ్డు దాటుతుండగా హైదరాబాద్ నుంచి కర్నూలు వెళుతున్న కారు ఢీకొట్టడంతో రమేష్, ప్రవీణ్ ఇద్దరూ చెరో చోట తీవ్ర గాయాలతో రోడ్డుపై కింద పడ్డారు. ప్రమాదం జరిగిన వెంటనే అక్కడికి చేరుకున్న నేషనల్ హైవే అంబులెన్స్ లో ఇద్దరినీ వనపర్తి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందారు. మృతుడు రమేష్ కు భార్య ముగ్గురు కూతుర్లు ఉన్నారు. మరో మృతుడు ప్రవీణ్ కు భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తామని పెబ్బేరు రెండో ఎస్ఐ దివ్య రెడ్డి తెలిపారు.

## కలెక్టర్ బలవంత్ సంతోష్ కలిసిన జిల్లాఎస్పీ డాక్టర్.సంగ్రామ్ సింగ్ జి పాటిల్



**కల్వకుర్తి నవంబర్ 26 మన వార్త ప్రతినిధి** నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ని మర్యాదపూర్వకంగా ను కలిసిన జిల్లా ఎస్పి డాక్టర్.సంగ్రామ్ సింగ్ జి పాటిల్, ఐఏఎస్.ఇటీవలే నాగర్ కర్నూల్ జిల్లా నూతన ఎస్పీ గా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్, ఐపీఎస్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఐఏఎస్ ని మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ బాదావత్ సంతోష్ జిల్లా ఎస్పీ కి శుభాకాంక్షలుతెలిపారు. అనంతరం జిల్లాలో మూడు విడతల్లో నిర్వహించాల్సిన స్థానిక సంస్థల ఎన్నికలు,శాంతి భద్రతలు,నేరాల నియంత్రణ, ప్రజల రక్షణ, ప్రభుత్వ కార్యక్రమాల అమలు, ప్రజా సేవల సమన్వయం వంటి అంశాలపై ఎస్పీ కలెక్టర్ తో చర్చించారు, అనంతరం స్టేట్ ఎలక్షన్ అథారిటీ నిర్వహించిన వీడియో కాన్ఫరెస్ లో జిల్లా కలెక్టర్ తో కలిసిజిల్లాఎస్పీ పాల్గొన్నారు.

## నూతన జిల్లా వైద్యాధికారికి సన్మానం



**పెబ్బేరు.నవంబర్26 (మన వార్త ప్రతినిధి)** వనపర్తి జిల్లా నూతన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా సాయినాథ్ రెడ్డికి వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న హెల్త్ అసిస్టెంట్లు బుధవారం జిల్లా కేంద్రంలోని ఆయన కార్యాలయంలో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి సాయినాథ్ రెడ్డి మాట్లాడుతూ... ప్రతి హెల్త్ అసిస్టెంట్ లు వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న హెల్త్ అసిస్టెంట్ లు అందరూ మన ఆరోగ్యశాఖ కు సంబంధించిన జాతీయ కార్యక్రమాలు,తెలంగాణకు సంబంధిన కార్యక్రమాలు అందరూ ముందుండి నడిపించాలని తెలిపారు. అలాగే గతంలో ఉన్న హెల్త్ అసిస్టెంట్ లు ఈ జిల్లాకు ఏ విధంగా ప్రజలకు సేవలు అందించారో అలాగే సేవలు అందించాలని మీకు అన్ని విధాల నేను సహకరిస్తానని తెలిపారు. కార్యక్రమంలో వనపర్తి జిల్లా హెల్త్ అసిస్టెంట్ లు పాల్గొన్నారు

## అందరికి భారత రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు...

**-రాజ్యాంగ దినోత్సవ ప్రతిజ్ఞ చేయించిన కలెక్టర్ హనుమంతరావు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా నవంబర్ / 26 / మన వార్త జిల్లా ప్రతినిధి** భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం రోజు కలెక్టరేట్ సమావేశ మందిరంలో యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు సమక్షంలో జిల్లా అధికారులు , సిబ్బంది అందరూ ప్రతిజ్ఞ చేశారు.



"భారతదేశ ప్రజలమైన మేము భారతదేశాన్ని సర్వసత్తాక సార్వభౌమ , సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యముగా నిర్మించుటకు , పౌరులందరికీ సామాజిక , ఆర్థిక రాజకీయ-న్యాయాన్ని , భావము , భావ ప్రకటన , విశ్వాసం , ధర్మం , ఆరాధనలతో కూడిన - స్వేచ్ఛ స్వాతంత్ర్యాలను , అంతస్తులోనూ , అవకాశంలోనూ - సమానత్వాన్ని చేకూర్చుటకు , అందరిలోనూ వ్యక్తి గౌరవమును , దేశ సమగ్రతను , తప్పక తీసుకొచ్చే శోభ్రాతృత్వాన్ని పెంపొందించుటకు సత్యనిష్ట పూర్వకంగా తీర్మానించుకొని , రాజ్యాంగ పరిషత్ 1949వ సంవత్సరం నవంబర్ 26వ తేదీన ఆమోదింపబడి , చట్టబద్ధం చేసుకుని మాకు మేము సమర్పించుకుంటు , అఖండతను కాపాడేందుకు అంకిత భావంతో కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ జయమ్మ , ఏ.ఓ జగన్మోహన్ ప్రసాద్ , వివిధ శాఖల అధికారులు ఉద్యోగులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి సాయం...





**జమ్మికుంట, నవంబర్ 27( మన వార్త ప్రతినిధి):**అయిత రమేష్ బాబు (ములుకనూరు పాల డీలర్) మృతి చెందగా వాసవి క్లబ్ సభ్యులు మృతిని కుటుంబ సభ్యులను పరామర్శించి సహాయాన్ని అందించారు. తక్షణ సాయం కింద వీ సీ ఐ ద్వారా వచ్చే రూ 25000 లను గవర్నర్ ఇల్లందుల కిషోర్ కుమార్ అందిచారు. ఈ కార్యక్రమములో రీజన్ ఇంచార్జ్ పవిత్రం శ్రీనివాస్, ఐపీసీ తంగళ్ళపల్లి రాజ భాస్కర్, జిల్లా బాధ్యులు గంప సురేందర్, వీణవంక రామిడి శ్రీనివాస్, మరియు జమ్మికుంట అధ్యక్షుడు అయితు రమేష్, కార్యదర్శి జీవి సతీష్, కోశాధికారి రేణికుంట రాజు, మరియు వాసవి క్లబ్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. ఆర్థిక సహాయం అందజేసిన ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఇరుకుల్ల రామకృష్ణ కు మరియు సెంథిల్ కుమార్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# దేశ పురోగతికి మార్గ నిర్దేశం...

**-భారత రాజ్యాంగం విక్కుర్తి లక్ష్మీనారాయణ ప్రధానోపాధ్యాయుడు...**



**వేములవాడ నవంబర్ 26 ( మన వార్త ప్రతినిధి)**భారత న్యాయ దినోత్సవం మరియు రాజ్యాంగ దినోత్సవం ( సంవిదాన్ దివస్)సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించడంతోపాటు, భారత రాజ్యాంగ పీఠిక ప్రతిజ్ఞ ను ప్రాథమిక పాఠశాల న్యూ అర్బన్ కాలనీ వేములవాడ లో ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు విక్కుర్తి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ “ భారతదేశంలో జాతీయ న్యాయ దినోత్సవం మరియు భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ( సంవిదాన్ దివస్) ప్రతి సంవత్సరం నవంబర్ 26న జరుపుకుంటామని, 1979 లో నాటి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ప్రతి సంవత్సరం నవంబర్ 26న జాతీయ న్యాయ దినోత్సవం నిర్వహించాలని ప్రకటించారని, 1949 లో భారత రాజ్యాంగ కమిటీ రాజ్యాంగ ముసాయిదాను చేపట్టిందని, కమిటీ సభ్యులు 1949 నవంబర్ 26వ తేదీన తొలి ముసాయిదా ప్రతులపై సంతకాలు చేశారని, అది 1949 లో ఈ రోజున భారత రాజ్యాంగ సభ భారత రాజ్యాంగాన్ని ఆమోదించిందని, భారత రాజ్యాంగం 1950 జనవరి 26 వ తేదీ నుంచి అమల్లోకి వచ్చిందని, భారత రాజ్యాంగం 1950 జనవరి 26న అమల్లోకి వచ్చినప్పటికీ, నవంబర్ 26 రాజ్యాంగ రూపకల్పన మరియు రాజ్యాంగం రూపొందించిన నాయకుల కృషిని గౌరవించే రోజు అని, రాజ్యాంగ మౌలిక లక్ష్యం సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని అందరికీ అందించడం అని, ఈరోజు న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం మరియు సౌభ్రాతృత్వం వంటి రాజ్యాంగ సూత్రాలకు నివాళి అర్పిస్తుందని, 2015లో భారత ప్రభుత్వం నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవం ( సంవిదాన్ దివస్)గా అధికారికంగా ప్రకటించిందని, కాబట్టి రాజ్యాంగ ముసాయిదా ప్రతుల తొలి సంతకాల రోజైన నవంబర్ 26వ తేదీని జాతీయ న్యాయ దినోత్సవం గా ఎంచుకున్నారని, ఈ దినోత్సవం నాడు న్యాయవాదులు సమావేశమై న్యాయాన్ని కాపాడుతామని న్యాయ ప్రతిజ్ఞ చేస్తారని, రాజ్యాంగ ముసాయిదా కమిటీ చైర్మన్ అయిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగ పితామహుడిగా గౌరవించబడతాడని” పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దుర్శేటి లక్ష్మీనారాయణ, దాసరి సుజాత, అంగన్వాడి ఉపాధ్యాయురాలు లిక్కిడి మంజుల,ఈడుగు లక్ష్మీ, యలగందుల స్వప్న మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా కబడ్డీ పోటీల్లో గౌతమ్ స్కూల్ విద్యార్థులకు రెండో స్థానం




**వేములవాడ నవంబర్ 26 (మన వార్త )**వేములవాడ పట్టణానికి చెందిన గౌతమ్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ విద్యార్థులు మరోసారి ప్రతిభను చాటుకున్నారు. మండలంలోని చెక్కపల్లి గ్రామంలో లయ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కబడ్డీ పోటీల్లో ఈ పాఠశాల జట్టు రెండో స్థానం సాధించింది. పోటీల అనంతరం నిర్వాహకులు విజేతలకు కప్పులను అందజేసి అభినందించారు. తరువాత పాఠశాలకు చేరుకున్న విద్యార్థులను కరెస్పాండెంట్ బూర ఉమా రమేష్ ప్రత్యేకంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తి, శారీరక,మానసిక వికాసానికి ఇలాంటి పోటీలు ఎంతో దోహదం చేస్తాయని పేర్కొన్నారు. విద్యార్థులు రెండో స్థానం సాధించడంతో పాఠశాలలో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని విజయజట్టును అభినందించారు.

# విదేశీ ఉద్యోగం పేరిట మోసం...

**-నిందితుడికి 3 ఏళ్ల కఠిన కారాగార శిక్ష...**

**ఇల్లంతకుంట,నవంబర్ 26 ( మన వార్త ప్రతినిధి ):**విదేశీ ఉద్యోగం కల్పిస్తానని నమ్మబలికి డబ్బులు దోచుకున్న నిందితుడు ఎర్రవెల్లి భూమయ్యకు మూడు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రూ. 1,500 జరిమానా విధించినట్లు ఇల్లంతకుంట మండల స్థానిక ఎస్సై సిరిసిల్ల అశోక్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఎస్సై తెలిపిన




వివరాల ప్రకారం ఇల్లంతకుంట మండలంలోని గాలిపల్లి గ్రామానికి చెందిన బట్టు ఎల్లయ్య అనే బాధితుని నుంచి ఇరాక్‌లో ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి రూ. 71,000 తీసుకున్న వల్లంపట్ల గ్రామానికి చెందిన ఎర్రవెల్లి భూమయ్య అనే నిందితుడు ఇరాక్ వీసా ఇవ్వకుండా,దుబాయ్ టూరిస్ట్ వీసా ఇప్పించి దుబాయ్‌కు పంపించాడు. దుబాయ్‌లో రెండు నెలలు గడిచాక,అక్కడి ప్రభుత్వం ఎల్లయ్యను భారతదేశానికి తిరిగి పంపడంతో మోసపోయిన విషయం బయటపడింది. బాధితుడు డబ్బులు అడిగినప్పటికీ నిందితుడు ఇవ్వకపోవడంతో,ఎల్లయ్య%-%లక్ష్మి దంపతులు ఇల్లంతకుంట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా విచారణ చేసి ఎర్రవెల్లి భూమయ్యపై కేసు నమోదు చేసి నిందితుడిని రిమాండ్‌కు తరలించి,బుధవారం కోర్టు కానిస్టేబుల్ తిరుపతి కోర్టులో చార్జ్‌షీట్ దాఖలు చేసి సాక్ష్యాలు ప్రవేశపెట్టగా,పబ్లిక్ ప్రాసిక్యూటర్ విక్రాంత్ వాదనలు వినిపించారు. నేరం పూర్తిగా రుజువుకావడంతో రెండవ అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు న్యాయమూర్తి ఎర్రవెల్లి భూమయ్య అనే నిందితుడికి 3,ఏళ్ల కఠిన కారగార శిక్షతోపాటు రూ,1,500 జరిమానా విధించినట్లు ఎస్సై సిరిసిల్ల అశోక్ తెలియజేశారు.

## సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల వేములవాడలో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం వేడుకలు -ప్రశ్నించే ఆయుధం రాజ్యాంగం

**-ప్రముఖ కాలమిస్ట్ సంపతి రమేష్...**

**-గడపగడపకు రాజ్యాంగాన్ని చేర్చడమే లక్ష్యంగా భారత రాజ్యాంగ పుస్తక పంపిణీ జింక శ్రీధర్ ...**



**వేములవాడ నవంబర్ 26 (మన వార్త)**వేములవాడ పట్టణంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు కళాశాల ప్రిన్సిపాల్ జ్యోతి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. సందర్భంగా బహుజన సేన రాజన్న సిరిసిల్ల ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాజ్యాంగ పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్నికి ముఖ్యఅతిథిగా హాజరైన ప్రముఖ సామాజిక రచయిత మరియు కాలమిస్ట్ సంపతి రమేష్ మహారాజ్ మాట్లాడుతూ రాజ్యాంగం అంటే ప్రకరణాలు, నిబంధనల సమాహారం మాత్రమే కాదు. ఇది నవీన నాగరికతకు నాంది పలికే ఒక సజీవ పత్రం. భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్దది. రాజ్యాంగ రచన కమిటీ అధ్యక్షునిగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఒక అత్యున్నతమైన గ్రంథాన్ని మనకు అందించారు. భారత ప్రజల సంపూర్ణ ఆమోదం పొందడం, పౌరుల ఆత్మగౌరవం, సంక్షేమం కోసం నిలబడడం వల్ల ఇప్పటికి గొప్పగా వర్ధిల్లుతుంది. కోట్లాది ప్రజలకు విముక్తి కల్పించిన రాజ్యాంగానికి ప్రతి ఒక్కరు విధేయతగా ఉండాలి. అణగారిన వర్గాల ప్రశ్నించే ఆయుధం రాజ్యాంగం. సమానత్వాన్ని అర్థం చేసుకోవాలంటే బాల్య దశ నుంచి రాజ్యాంగ హక్కుల పట్ల అవగాహన కలిగి ఉండాలి. ప్రతి విద్యార్థి కూడా రాజ్యాంగ విలువలను తెలుసుకొని భవిష్యత్తులో ఉన్నతంగా రాణించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రాజ్యాంగం పుస్తకాలను ఉచితంగా బహుకరిస్తున్న బహుజన సేన సంస్థను అభినందించారు. బహుజనసేన రాజన్న సిరిసిల్ల ఆర్గనైజేషన్ అధ్యక్షుడు జింక శ్రీధర్ మాట్లాడుతూ నేటి సమాజం రాజ్యాంగం పై అవగాహన పెంచుకోవడం కోసం ప్రతి గడపకు రాజ్యాంగం చేర్చాలనే లక్ష్యంగా గత రెండు సంవత్సరాల నుండి రాజ్యాంగ పుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, దేశ ప్రజలందరూ రాజ్యాంగం పై అవగాహన పెంచుకొని దేశ అభివృద్ధికి పాటుపడాలని కోరారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ముసాయిదా కమిటీ చైర్మన్గా 284 కమిటీ సభ్యులతో రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజులు నిరంతరం శ్రమించి ప్రపంచంలో కెల్లా అతిపెద్ద లిఖిత పూర్వక రాజ్యాంగాన్ని దేశానికి అందించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బహుజన సేన జిల్లా ప్రధాన కార్యదర్శి లక్కే సాగర్, నేదూరి శ్రీకాంత్, అలువాల రాము, నేదూరి రాజు, ఎస్.కె ఫైజన్, ఎస్.కె అబ్దుల్ విక్రమ్ మరియు కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్, చిన్నస్వామి స్టేడియాలకు దక్కని వేదిక



**హైదరాబాద్,** రాబోయే ఇరవై20 ప్రపంచకప్ 2026కు సంబంధించిన షెడ్యూల్‌ను అంతర్జాతీయ క్రికెట్ మండలి ప్రకటించడంతో క్రికెట్ అభిమానుల్లో ఆసక్తి పెరిగింది. ఫిబ్రవరి 7 నుంచి మార్చి 8 వరకు భారత్, శ్రీలంక సంయుక్తంగా ఈ మెగా టోర్నీకి ఆతిథ్యం ఇవ్వనున్నాయి. అయితే ఈ టోర్నీ వేదికల జాబితాలో హైదరాబాద్ ఉప్పల్ స్టేడియం, బెంగళూరు చిన్నస్వామి స్టేడియం పేర్లు లేకపోవడం తెలుగు రాష్ట్రాలు, కర్ణాటక అభిమానులకు తీవ్ర నిరాశ కలిగించింది. ముందస్తుగా కుదిరిన ఒప్పందం ప్రకారం పాకిస్థాన్ జట్టు ఆడే మ్యాచ్‌లన్నీ శ్రీలంక వేదికగా జరగనున్నాయి. ఆ జట్టు నాకౌట్ దశకు చేరితే ఆ మ్యాచ్‌లు కూడా శ్రీలంకలోనే నిర్వహించనున్నారు. భారత్‌లో మాత్రం ముంబై, చెన్నై, కోల్‌కతా, అహ్మదాబాద్ నగరాలకు మాత్రమే ఐసీసీ వేదికలు కేటాయించింది. ఈ జాబితాలో ఉప్పల్, చిన్నస్వామి స్టేడియాలు లేకపోవడం వెనుక బలమైన కారణాలే ఉన్నాయని తెలుస్తోంది. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఇటీవల కాలంలో వివాదాలకు కేంద్రంగా మారింది. అవినీతి ఆరోపణలు, అంతర్గత గొడవలు, పరస్పర ఆరోపణలతో హెచ్‌సీఏ ప్రతిష్ఠ దెబ్బతింది. ఐపీఎల్ 18వ సీజన్‌లో టికెట్ల అంశంలో సన్‌రైజర్స్ హైదరాబాద్ యాజమాన్యంతో జరిగిన గొడవ మరింత దుమారం రేపింది. అప్పటి హెచ్‌సీఏ అధ్యక్షుడి వ్యవహార శైలిపై కూడా విమర్శలు వచ్చాయి. ఈ విషయంలో సన్‌రైజర్స్ హెచ్‌సీఏ తీరుపై బీసీసీఐకి ఫిర్యాదు చేయడం జాతీయ స్థాయిలో చర్చకు దారితీసింది. ఈ పరిణామాలన్నీ ఉప్పల్ స్టేడియం అవకాశం కోల్పోవడానికి ప్రధాన కారణాలుగా మారాయి. మరోవైపు బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం విషయంలో భద్రతే ప్రధాన అడ్డంకిగా మారింది. ఐపీఎల్‌లో ఆర్సీబీ ట్రోఫీ గెలిచిన సందర్భంగా నిర్వహించిన విక్టరీ పరేడ్‌లో జరిగిన తొక్కిసలాట ఘటన నగరాన్ని షేక్ చేసింది. ఆ ఘటనలో 11 మంది ప్రాణాలు కోల్పోవడం తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. అనంతరం ప్రభుత్వం నియమించిన విచారణ కమిషన్ స్టేడియం నిర్మాణంలో లోపాలున్నాయని, భద్రతా ప్రమాణాలు తృప్తికరంగా లేవని నివేదిక ఇచ్చింది. ఈ నేపథ్యంలో అక్కడి పోలీసులు ఇప్పటికీ నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ ఇవ్వడానికి వెనుకాడుతున్నారు. భద్రతాపరమైన అనుమానాల కారణంగా చిన్నస్వామికి కూడా వరల్డ్‌కప్ అవకాశం దక్కలేదు. ఈ రెండు వేదికలు సాధారణంగా అంతర్జాతీయ మ్యాచ్‌లకు కీలక వేదికలుగా గుర్తింపు పొందాయి. ఎన్నో చారిత్రక మ్యాచ్‌లకు సాక్ష్యం వహించిన స్టేడియాలకి ఈసారి దక్కని అవకాశం క్రీడాభిమానుల్లో చర్చకు దారితీస్తోంది. హెచ్‌సీఏ, కర్ణాటక క్రికెట్ అసోసియేషన్లు త్వరలో తమ పరిపాలనా లోపాలను సరిదిద్దుకుని, భవిష్యత్తు అంతర్జాతీయ టోర్నీల కోసం తిరిగి ఐసీసీ విశ్వాసాన్ని పొందాలని అభిమానులు ఆశిస్తున్నారు.

## రోషన్ 'ఛాంపియన్' నుంచి ఫస్ట్ సింగిల్‌తో యూత్‌లో హల్‌చల్...





**హైదరాబాద్,** సినీ ఇండస్ట్రీలో వారసుల ప్రవేశం కొత్తేమీ కాదు. కానీ ప్రతి కొత్త హీరో కూడా తనదైన ముద్ర వేయాలనే తపనతో ఎంట్రీ ఇస్తుంటాడు. అలాంటి జాబితాలో ఇప్పుడు చేరుతున్న పేరు రోషన్ మేక. హీరో శ్రీకాంత్ తనయుడిగా ఇప్పటికే అందరి దృష్టిని ఆకర్షించిన రోషన్, తన డెబ్యూ మూవీ 'ఛాంపియన్'తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. ఈ సినిమాతోనే ఫుట్‌బాల్ నేపథ్యంలోని స్పోర్ట్స్ డ్రామాగా రోషన్ పరిచయం కాబోతుండగా, తాజాగా ఈ మూవీ నుంచి విడుదలైన ఫస్ట్ సింగిల్ యూత్‌లో సంచలనం క్రియేట్ చేస్తోంది.'గిర గిర గిరగింగిరాగిరే' అంటూ సాగే ఈ పాట రాగానే సోషల్ మీడియాలో ట్రెండ్ మొదలైంది. ఎనర్జీతో నిండిన బీట్, యూత్‌ఫుల్ వైబ్స్, ఫుట్‌బాల్ గ్రౌండ్ నేపథ్యంతో తెరకెక్కించిన విజువల్స్ ఇవన్నీ కలిసి ఈ పాటను స్పెషల్‌గా నిలబెట్టాయి. ముఖ్యంగా రోషన్ డాన్స్ మూమెంట్స్, ఎక్స్‌ప్రెషన్స్ చూసిన ఫ్యాన్స్ "ఇది డెబ్యూ హీరో లుక్స్‌లా లేదు.. ఫుల్ ఫైర్ బ్రాండ్ ఇంట్రడక్షన్" అంటూ కామెంట్లు చేస్తున్నారు.ఈ పాటకు తెలంగాణ యాసలో దూసుకెళ్లిన లిరిక్స్‌ను కాసర్ల శ్యామ్ అందించగా, రామ్ మిరియాల తన స్టైల్ గాత్రంతో యూత్ హృదయాలను గెలిచేందుకు ట్రై చేశాడు. ఇక సంగీత దర్శకుడు మిక్కీ జే మేయర్ ఇచ్చిన మ్యూజిక్ ఈ పాటకు ప్రధాన బలంగా మారింది. సాధారణ ప్రేమ పాట కాదు, సైకాలజీని టచ్ చేసేలా, కరెంట్ యూత్ మైండ్‌సెట్‌ను పలికిస్తూ సాగిన ఈ సాంగ్ సినిమాపై అంచనాలను డబుల్ చేసింది.ఛాంపియన్ సినిమాలో రోషన్ ఒక ఫుట్‌బాల్ ప్లేయర్‌గా కనిపించబోతున్నాడు. కేవలం స్పోర్ట్స్ గేమ్ కాదు, ఒక మిడిల్ క్లాస్ యువకుడి కలలు, కష్టాలు, ప్రేమ, పోరాటం వంటి అంశాలతో ఈ సినిమా తెరకెక్కుతోంది అని అంతర్గత సమాచారం. రోషన్ సరసన మలయాళ యంగ్ బ్యూటీ అనస్వర రాజన్ కథానాయికగా నటిస్తోంది. ఆమె మలయాళంలో ఇప్పటికే మంచి గుర్తింపు తెచ్చుకున్న నటి కావడంతో, ఈ జోడీపై కూడా ఆసక్తి పెరిగింది. వీరిద్దరి మధ్య కెమిస్ట్రీ కూడా గట్టిగానే వర్కవుట్ అయిందని యూనిట్ చెబుతోంది.ఈ సినిమాకు ప్రదీప్ అద్వైత్ దర్శకత్వం వహిస్తుండగా, స్వప్న సినిమాస్, జీ స్టూడియోస్, ఆనంది ఆర్ట్ క్రియేషన్స్ కలిసి ఈ ప్రాజెక్ట్‌ను భారీ స్థాయిలో నిర్మిస్తున్నాయి. కొత్త హీరో అయినా సరే ప్రమాణాల్లో ఎక్కడా రాజీ పడకుండా టెక్నికల్‌గా టాప్ క్వాలిటీతో సినిమా చేస్తున్నామని మేకర్స్ ఇప్పటికే స్పష్టం చేశారు.ఇప్పటికే విడుదల చేసిన టీజర్‌కు అద్భుత స్పందన వచ్చింది. అందులో రోషన్ యొక్క ఫిజిక్, బాడీ లాంగ్వేజ్, గేమ్ సీక్వెన్స్‌లు జనాలను ఆకట్టుకున్నాయి. ఇప్పుడు ఫస్ట్ సింగిల్ విడుదలతో సినిమాకు మరింత మాస్ హైప్ క్రియేట్ అయింది. ముఖ్యంగా యువతలో ఈ పాట తెచ్చిన బజ్ చూస్తుంటే, థియేటర్లు రోషన్ పేరుతో ఎలా రిసీవ్ చేస్తాయన్న ఉత్సుకత మొదలైంది.క్రిస్మస్ కానుకగా డిసెంబర్ 25న 'ఛాంపియన్' ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిత్రంతో రోషన్ తన ప్రయాణాన్ని ఎలా మొదలుపెడతాడు? తండ్రి శ్రీకాంత్‌ను మించిన స్థాయిలో తనకంటూ కొత్త ఇమేజ్ క్రియేట్ చేసుకోగలడా? అనే ప్రశ్నలు ఇప్పటికే టాలీవుడ్‌లో చర్చగా మారాయి.ఇప్పటికే "గిర గిర గిరగింగిరాగిరే" పాట యూట్యూబ్, రీల్స్, షార్ట్స్‌లో వైరల్ అవుతుండగా రోషన్ ఎంట్రీకి ఈ సాంగ్ పర్ఫెక్ట్ బూస్ట్ ఇచ్చిందని చెప్పుకోవచ్చు. ఇక రిలీజ్ తర్వాత ఈ 'ఛాంపియన్' నిజంగా తన పేరును నిలబెడుతుందా? లేక కేవలం హైపుకే పరిమితమవుతుందా? అన్నది కొద్ది రోజుల్లో తేలిపోనుంది.

## ఎనర్జిటిక్ స్టార్ రామ్ సినిమాకు సెన్సార్ పూర్తి...



**హైదరాబాద్,** ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని నటించిన తాజా చిత్రం 'ఆంధ్ర కింగ్ తాలూకా' అన్ని సెన్సార్ కార్యక్రమాలు పూర్తిచేసుకుని యూ/ఏ సర్టిఫికెట్‌ను పొందింది. నవంబర్ 27న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదలకు సిద్ధమవుతున్న ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. సెన్సార్ బోర్డు సభ్యుల నుంచి వచ్చిన రిపోర్ట్ ప్రకారం సినిమా మొత్తం వినోదం, కుటుంబ భావోద్వేగాలు, పల్లెటూరి నేపథ్యంతో ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఉందని తెలుస్తోంది.రెండు గంటల నలభై నిమిషాల నిడివితో సిద్ధం చేసిన ఈ చిత్రంలో రామ్ మార్క్ ఎనర్జీ, డైలాగ్ డెలివరీ ప్రధాన బలంగా నిలిచాయి. హీరోయిన్ భాగ్యశ్రీ బోర్సేతో హీరో మధ్య కెమిస్ట్రీ సహజంగా, ఆకట్టుకునేలా ఉందని టాక్. ముఖ్యంగా వీరిద్దరి రొమాంటిక్ ట్రాక్ ప్రేక్షకులను బాగా కట్టిపడేస్తుందని సెన్సార్ సభ్యులు పేర్కొన్నారు.సినిమాకు అందించిన సంగీతం మరో ప్రధాన ఆకర్షణగా నిలిచింది. పాటలు మాత్రమే కాదు.. నేపథ్య సంగీతం కూడా ప్రతి సన్నివేశానికి ప్రాణం పోస్తుందనే అభిప్రాయం వ్యక్తమైంది. ముఖ్యంగా భావోద్వేగ సన్నివేశాల్లో సంగీతం ప్రేక్షకులను మరింతగా కదిలించేలా రూపొందించారని తెలుస్తోంది.ఈ సినిమాలో హీరో తండ్రి మధ్య వచ్చే భావోద్వేగ ఘట్టాలు కథకు హృదయంగా నిలిచాయి. కుటుంబ విలువలు, తండ్రి-కొడుకు మధ్య అనుబంధాన్ని దర్శకుడు చాలా సున్నితంగా తెరకెక్కించాడని సెన్సార్ వర్గాలు తెలిపాయి. అలాగే కన్నడ సూపర్ స్టార్ ఉపేంద్ర పోషించిన సూర్య కుమార్ పాత్ర సినిమాకు కీలక మలుపులు తిప్పేదిగా ఉండడంతో పాటు ప్రేక్షకులకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందని టాక్.పల్లెటూరి వాతావరణంలో తెరకెక్కిన సన్నివేశాలు, దేవాలయం నేపథ్యంలో వచ్చే కీలక ఘట్టాలు విజువల్‌గా చాలా బాగా వచ్చాయని సమాచారం. ముఖ్యంగా చివరి 45 నిమిషాల క్లైమాక్స్ భాగం భావోద్వేగాలతో నిండిన ప్రయాణంలా ఉంటుందని, ప్రేక్షకులను సీట్లకు అటుకుపోయేలా చేస్తుందని యూనిట్‌లో చర్చ నడుస్తోంది.మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాణ విలువలు ప్రతీ ఫ్రేమ్‌లో కనబడతాయని, అబ్బురపరిచే గ్రాఫిక్స్‌తో కాకుండా సహజమైన లొకేషన్లు, బలమైన కథనంతో సినిమాను రూపొందించారని టాక్. మొత్తం మీద విడుదలకు ముందే బలమైన బజ్‌ను క్రియేట్ చేసిన ఈ చిత్రం రామ్ ఖాతాలో మరో పెద్ద విజయాన్ని అందించే అవకాశాలు పుష్కలంగా కనిపిస్తున్నాయి. అభిమానులతో పాటు సాధారణ ప్రేక్షకులు కూడా ఈ సినిమాపై భారీ ఆసక్తితో ఎదురుచూస్తున్నారు.

## మెగాస్టార్ సినిమాలోకి 'రాజు వెడ్స్ రాంబాయి' దర్శకుడు...



**- సక్సెస్‌మీట్‌లోనే బంపరాఫర్...**

**హైదరాబాద్,** తెలంగాణ నేపథ్యంతో తెరకెక్కి చిన్న సినిమాగా విడుదలై ఊహించని స్థాయిలో విజయం సాధించిన 'రాజు వెడ్స్ రాంబాయి' చిత్రానికి ఇప్పుడు మరో అరుదైన గౌరవం దక్కింది. ఈ సినిమాను తెరకెక్కించిన దర్శకుడు సాయిలు కంపాటికి తాజాగా మెగాస్టార్ చిరంజీవి సినిమాలో నటించే బంపరాఫర్ లభించింది.మంగళవారం హైదరాబాద్‌లో 'రాజు వెడ్స్ రాంబాయి' సక్సెస్‌మీట్ ఘనంగా నిర్వహించారు. అభిమానులతో పాటు సినీ ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన దర్శకుడు బాబీ కొల్లి, ఈ సినిమాను చూసి తాను ఎంతగా ఇంప్రెస్ అయ్యానో వేదికపైనే వెల్లడించారు. గ్రామీణ నేపథ్యాన్ని ఎంతో సహజంగా, నిజాయితీగా తెరపై చూపించిన సాయిలు కంపాటి దర్శకత్వ ప్రతిభను ప్రశంసించిన బాబీ.. తన రాబోయే మెగాస్టార్ చిరంజీవి సినిమాలో అతడికి ఒక ముఖ్యమైన పాత్రను ఆఫర్ చేస్తున్నట్లు ప్రకటించారు.ఈ ప్రకటన విన్న వెంటనే హాలంతా చప్పట్లతో మార్మోగింది. మెగాస్టార్ సినిమాలో అవకాశం రావడం తనకు జీవితంలో మరిచిపోలేని క్షణమని సాయిలు కంపాటి భావోద్వేగంగా చెప్పారు. చిన్న సినిమాతో మొదలుపెట్టి, పెద్ద అవకాశాల వైపు అడుగులు వేస్తున్నానని, ఇదంతా 'రాజు వెడ్స్ రాంబాయి' ప్రేక్షకుల ప్రేమ వల్లే సాధ్యమైందని పేర్కొన్నారు.ఈ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వేగంగా వైరల్ అవుతోంది. ఒక చిన్న సినిమా ఇచ్చిన విజయంతో దర్శకుడికి నేరుగా మెగాస్టార్ ప్రాజెక్ట్‌లో అవకాశం రావడం టాలీవుడ్‌లో ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. కొత్త ప్రతిభకు పెద్ద పెద్ద అవకాశాలు ఇస్తున్న ఈ ట్రెండ్‌పై సినీ వర్గాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి.

## బలమైన యోధుడిగా బాలకృష్ణ...




**- కొత్త చిత్రం పూజలతో ప్రారంభం**

**హైదరాబాద్,** ఒకవైపు అఖండ రెండు చిత్రంతో అభిమానులను అలరించేందుకు సిద్ధమవుతున్న నందమూరి నటసింహం బాలకృష్ణ మరోవైపు తన తదుపరి నిర్మాణాన్ని పట్టాలెక్కించాడు. 'వీరసింహారెడ్డి'తో సంచలన విజయం అందించిన దర్శకుడు గోపీచంద్ మలినేనితో కలిసి చేస్తున్న కొత్త సినిమా ఇవాళ అధికారికంగా ప్రారంభమైంది. హైదరాబాద్‌లోని రామానాయుడు స్టూడియోస్‌లో సుబ్రహ్మణ్య షష్ఠి పర్వదినాన్ని పురస్కరించుకుని పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బాలకృష్ణతో పాటు బోయపాటి శ్రీను, బుచ్చిబాబు, బాబీ కొల్లి, నిర్మాత కేఎస్ రామారావు, ఇతర సినీ ప్రముఖులు హాజరై చిత్రానికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సినిమా ఓ చారిత్రక యాక్షన్ నేపథ్యంతో రూపొందుతోంది. ఇందులో బాలకృష్ణ ఇప్పటివరకు చేయని విధంగా శక్తిమంతమైన యోధుడి పాత్రలో కనిపించనున్నారు. పాత్ర డిజైన్, లుక్, యుద్ధ సన్నివేశాలన్నీ భారీ స్థాయిలో తెరకెక్కించేందుకు దర్శకుడు గోపీచంద్ మలినేని ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని చిత్రబృందం తెలిపింది. యాక్షన్ సీక్వెన్స్‌లను అంతర్జాతీయ ప్రమాణాలతో ప్లాన్ చేస్తుండగా, విజువల్స్ పరంగా ప్రేక్షకులకు గొప్ప అనుభూతిని అందించేలా చిత్రీకరణ జరగనుందని సమాచారం.బాలకృష్ణ సరసన నయనతార కథానాయికగా నటించనుండటం ఈ చిత్రానికి మరింత ప్రత్యేకతను తెచ్చింది. గతంలో వీరి కలయికలో వచ్చిన 'సింహా', 'శ్రీరామరాజ్యం' చిత్రాల తరువాత మళ్లీ ఈ జోడీ తెరపైకి రావడం అభిమానుల్లో భారీ ఉత్సాహాన్ని నింపుతోంది. ఈ సినిమాలో నయనతార ఒక రాజవంశానికి చెందిన రాణి పాత్రలో కనిపించనున్నట్టు తెలుస్తోంది.వృద్ధి సినిమాస్ పతాకంపై వెంకట సతీష్ కిలారు ఈ చిత్రాన్ని భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. సంగీతాన్ని ఎస్.ఎస్. తమన్ అందిస్తున్నారు. ఇప్పటికే సంగీత బృందం కథకు అనుగుణంగా నేపథ్య స్వరాలు, పాటల పనిలో నిమగ్నమైందని సమాచారం.ప్రస్తుతం బాలకృష్ణ అఖండ రెండు ప్రమోషన్స్‌తో బిజీగా ఉన్నప్పటికీ, ఈ కొత్త చిత్రానికి సంబంధించిన రెగ్యులర్ షూటింగ్‌ను డిసెంబర్ మూడో వారం నుంచి ప్రారంభించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. చారిత్రక నేపథ్యంతో కూడిన ఈ యోధ చిత్రంలో బాలయ్య ఎలా సంచలన రూపంలో కనిపిస్తారన్న అంశంపై సినీ వర్గాల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ప్రేక్షకుల ముందుకు మరో అపూర్వ పాత్రతో రావడానికి సిద్ధమవుతున్న బాలకృష్ణ, గోపీచంద్ మలినేని కాంబోతో ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద కూడా భారీ ప్రభావం చూపించనుందని పరిశ్రమలో చర్చ జరుగుతోంది.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com